
ఆంధ్రజ్యోతి
గరిష్ఠం 30.5
కనిష్ఠం 23.4
****
ANDHRAJYOTHY



నల్లగొండ
5
గురువారం 18 సెప్టెంబరు 2025

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	588 (306.1010)	1,38,805	1,79,861
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	643.60 (4.09)	3,523.24	2,625.97
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	171.815 (40.9594)	1,27,040	1,11,448

చికెన్ ధరలు | లైవ్ : రూ.140 | డ్రెస్ : రూ.220 | స్కిన్‌లెస్ : రూ.240

అట్టహాసంగా 'ప్రజాపాలన' దినోత్సవం

ప్రజా సంక్షేమమే ప్రజాపాలన ధ్యేయం



జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



- ప్రత్యేక రాష్ట్ర సాధన ఘనత అమరులదే
- సాయుధ పోరాటంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాది కీలక పాత్ర
- రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే ధ్యేయంగా 'ప్రజాపాలన' ప్రభుత్వం పనిచేస్తోందని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. తెలంగాణ 'ప్రజాపాలన' దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు.

వెట్టి నుంచి తెలంగాణ మట్టికి, ఈ ప్రాంతానికి విముక్తి కలిగిన సెప్టెంబర్ 17ను పురస్కరించుకొని ప్రభుత్వం తెలంగాణ 'ప్రజాపాలన' దినోత్సవం నిర్వహిస్తోందన్నారు. తెలంగాణ సాధనకు ఎంతో మంది అమరులయ్యారని, ఈ ఉద్యమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా కీలక పాత్ర పోషించిందన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి సెప్టెంబరు 17న విముక్తి కల్పించారన్నారు. అమరుల త్యాగం వెలకట్టలేనిదన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వచ్చాక కోఠి మహిళా విశ్వ విద్యాలయానికి సాయుధ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ పేరు పెట్టామన్నారు. అలాగే హ్యాండ్ లూమ్ టెక్నాలజీ సంస్థకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టి సముచిత గౌరవం కల్పించామన్నారు.

ప్రజారంజక పాలన

రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ప్రజారంజక పాలన సాగిస్తోందన్నారు. అందులో భాగంగా ప్రభుత్వ మిగతా 8వ పేజీలో...



మహిళా సంఘాలకు బతుకమ్మ కానుక

- చీరలను పంపిణీ చేయనున్న ప్రభుత్వం
- ఉమ్మడి జిల్లాలో 6.38లక్షల మంది మహిళా సభ్యులు
- గ్రామాలు, పట్టణాల వారీగా పంపిణీకి ఏర్పాట్లు
- ఇందిరా మహిళా శక్తి పథకం కింద చీరలు

నల్లగొండ, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): బతుకమ్మ పండుగ నేపథ్యంలో మహిళా సంఘాలకు బతుకమ్మ కానుకగా చీరలను పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఉమ్మడి జిల్లా అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. బతుకమ్మ పండుగ ఈనెల 21న ప్రారంభమై 30వ తేదీతో ముగియనుంది. తొమ్మిది రోజుల మహిళలు బతుకమ్మను గౌరీదేవిగా ఆరాధిస్తూ వేడుకలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) సభ్యులకు ప్రభుత్వం చీరలు పంపిణీ చేయనుంది.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని 18 ఏళ్లు నిండిన యువతులు మొదలు తెల్లరేషన్‌కార్డు ఉన్న మహిళలందరికీ బతుకమ్మ చీరలను పంపిణీ చేసింది. రేషన్ దుకాణాల ద్వారా వీటిని మహిళలకు అందజేసింది. అయితే ఆ చీరలు నాణ్యంగా లేవని మహిళలు వాటిని ధరించేందుకు తిరస్కరించారు. దీంతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బతుకమ్మ పండుగకు నాణ్యమైన చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించింది. అయితే వీటిని మహిళా సంఘాల సభ్యులకు మాత్రమే పంపిణీచేయనుంది. ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాది బతుకమ్మ పండుగకు చీరల పంపిణీని నిలిపివేసింది. అయితే మహిళల నుంచి వ్యతిరేకత వస్తుందనే భావనతో ఈ ఏడాది బతుకమ్మ చీరలను పంపిణీ చేయాలని నిర్ణయించింది.

6,38,744మంది ఎస్‌హెచ్‌జీ సభ్యులు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 61,527 మహిళా సంఘాలు ఉండగా, అందులో 6,38,744 మంది సభ్యులు ఉన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరలు పంపిణీ చేయడం ద్వారా చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించినట్టు అవుతుందనే భావనతో ప్రభుత్వం ఈ పథకం కొనసాగింపునకు నిర్ణయించింది. రేవంత్ అన్న కానుక పేరుతో చేనేత చీరలను ఇందిరా మహిళా శక్తి పథకం కింద పొదుపు సంఘాల మహిళలకు అందించనున్నారు. మహిళా సంఘాల సభ్యులకు మాత్రమే డ్రెస్ కోడ్‌లో భాగంగా వారికి వీటిని పంపిణీ చేయనున్నారు. బతుకమ్మతో పాటు దసరా పండుగ సందర్భంగా రెండు చీరలు ఇవ్వాలని భావించినా, ఈసారి మిగతా 8వ పేజీలో...

చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ

సీపీఎం సీనియర్ నేత బృందాకారత్



జిల్లా కేంద్రంలో నిర్వహించిన సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభలో మాట్లాడుతున్న సీపీఎం కేంద్ర పొలిట్‌బ్యూరో మాజీ సభ్యురాలు బృందాకారత్ 6

ఫలితాలు పెంచడంపై దృష్టిపెట్టాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ టౌన్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): కేజీబీవీ, ఇంటర్మీడియట్ కళాశాలల్లో ఫలితాలను పెంచడంపై దృష్టి సారించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడారు. గడిచిన మూడేళ్లలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో ప్రవేశాలు తక్కువగా ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ కళాశాలల్లో లెక్చరర్ల కొరతను తీర్చడమే గాక, అన్ని సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. కళాశాలల్లో అడ్మిషన్లు పెరిగేలా ప్రిన్సిపాళ్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అలాగే కొన్ని కళాశాలల్లో ఫలితాలు తక్కువగా ఉన్నాయని, వీటిపై దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని అన్ని ఇంటర్ కళాశాలల్లో నూరు శాతం ఫేస్ రికగ్నేషన్ విధానం అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. యూడైస్ పూర్తిస్థాయిలో చేయాలని, అన్ని వివరాలు ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలన్నారు. ప్రభుత్వ పరిధిలో ఉన్న 97 మోడల్ స్కూల్స్, కేజీబీవీ, ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్ ప్రిన్సిపాళ్లతో సమీక్ష నిర్వహించారు. విద్యార్థులను సొంత పిల్లల్లా భావించి విద్యను అందించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల హాజరు శాతం పెంపొందించే చర్యలు చేపట్టాలన్నారు. తాను తనిఖీల సమయంలో కొన్ని పాఠశాలల్లో అభ్యసన సామర్థ్యాలు లోపించినట్లు గుర్తించానన్నారు. వీటిని అధిగమించాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి దస్రు నాయక్, డీఈవో భిక్షపతి, ఆర్సీవో స్వప్న, బలరాం, పాల్గొన్నారు.



దోమలపల్లిలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

లబ్ధిదారులను ఎంపిక చేయాలి

నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు లబ్ధిదారులను ఎంపిక చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. బుధవారం నల్లగొండ మండలం దోమలపల్లిలో నిర్మాణంలో ఉన్న ఇళ్లను ఆమె తనిఖీ చేశారు. గ్రామానికి 70 ఇళ్లు మంజూరుకాగా, 56 వివిధ దశల్లో ఉన్నాయని గృహనిర్మాణశాఖ పీడీ రాజ్ కుమార్, ఈఈ గిరిధర్ కలెక్టర్‌కు వివరించారు. ఈ 56 ఇళ్లకు లబ్ధిదారులను ఎంపిక చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆమె వెంట ఆర్డీవో వై.అశోక్‌రెడ్డి, తహసీల్దార్ పరుశురాం ఉన్నారు.

కలెక్టరేట్‌లో జాతీయపతాకావిష్కరణ

ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో శ్రీనివాసరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఇన్‌చార్జి డీఆర్‌వో వై.అశోక్‌రెడ్డి, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతీలాల్, పలువురు జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, జడ్పీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమాజ నిర్మాణకర్తలు విశ్వకర్మలు

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



యజ్ఞ మహోత్సవంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్లగొండ టౌన్/ రామగిరి, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): సృజనాత్మక శక్తితో నూతన ఆవిష్కరణలు చేసే సమాజ నిర్మాణకర్తలు విశ్వకర్మలు అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విశ్వకర్మ యజ్ఞమహోత్సవంలో ఆయన మాట్లాడారు. విశ్వకర్మ జన్మదినం సందర్భంగా సమాజ హితం కోరుతూ నిర్వహిస్తున్న యజ్ఞ మహోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. విశ్వకర్మ కార్పొరేషన్ కోసం క్యాబినెట్ మంత్రిగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంచి విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని, అందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విశ్వకర్మ కుటుంబాలకు చెందిన వైద్య, ఫార్మా, ఇంజనీరింగ్ విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులకు బాసటగా ఉంటానన్నారు. కార్యక్రమంలో యజ్ఞ కమిటీ నిర్వహణ అధ్యక్షులు కూరెళ్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కాసోజు శంకరాచారి, గౌరవ అధ్యక్షుడు కాసోజు విశ్వనాథం, కోశాధికారి రాగిపని విష్ణుమూర్తి, నాయకులు కూరెళ్ల రమణాచారి, రాచకొండ గిరి, కొల్లోజు సత్యనారాయణచారి, బీసీ సంక్షేమసంఘ జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు, రిటైర్డ్ ఐఏఎస్ సొల్లేటి ప్రభాకర్, నామోజు లింగా చారి, కన్నెగంటి సత్యనారాయణచారి ఉన్నారు.

పోరాటాల గడ్డ నల్లగొండ జిల్లా



విలేకరులతో మాట్లాడుతున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నర్సింహులు

నల్లగొండ, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా పోరాటాల గడ్డ అని ఈ గడ్డపై భూమి కోసం భుక్తి కోసం సాయుధ పోరాటం జరిగిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నర్సింహులు అన్నారు. బుధవారం పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రక్షిత కౌలుదారు విధానం క్రమబద్ధీకరణ జరిగాక సాయుధ పోరాటం ఆగిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ సీఎంగా నారా చంద్రబాబునాయుడు వినోభాబావే చేసిన అనేక మంచి కార్యక్రమాలను రాబోయే తరాలకు అందజేయడం కోసం కాంస్య విగ్రహాలను ఏర్పాటు చేయించారన్నారు. రూ.2.5కోట్లతో టూరిజం కేంద్రాన్ని కూడా ప్రారంభించారన్నారు. సమావేశంలో నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్‌రెడ్డి, నాయకులు తుమ్మల మధుసూదన్ రెడ్డి, మువ్వ అరుణ్‌కుమార్, ఎల్వీ యాదవ్, వస్కుల కృష్ణయ్య, నాతాల రాంరెడ్డి, ఓరుగంటి ప్రభాకర్, మండవ వెంకటేశ్వర్లు, ముత్తినేని సైదీశ్వర్‌రావు, బయ్య నారాయణ, కూరేళ్ల విజయ్‌కుమార్, ఆకునూరు సత్యనారాయణ, గుండు వెంకటేశ్వర్లు, తేలన్న రవి తదితరులు ఉన్నారు.

పకడ్బందీగా యూరియా పంపిణీ



మహిళా రైతులతో మాట్లాడుతున్న జేడీఏ శ్రవణ్‌కుమార్

తిరుమలగిరి(సాగర్), సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): రైతులకు యూరియాను పకడ్బందీగా పంపిణీకి అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్ అన్నారు. బుధవారం ఆయన యూరియా పంపిణీ చేస్తున్న రైతువేదిక, డొక్కలబాయితండాలోని ఏఆర్ఎస్‌కే కేంద్రాల వద్ద పంపిణీ తీరును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాకు యూరియా సరిపడా వస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రస్తుత పంట దశకు అనుగుణంగా ఇబ్బందులు కలుగకుండా యూరియా పంపిణీ కేంద్రాలను ఏర్పాటుచేసి అవి సాఫీగా కొనసాగిలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. యూరియా కోసం కేంద్రాల వద్దకు వచ్చే రైతులు తమవెంట ఆధార్‌కార్డుతో పాటు పట్టాదారు పాస్‌పుస్తకం తీసుకురావాలన్నారు. ఆయన వెంట హాలియా డివిజన్ ఏడీఏ సరిత, ఏవో గంట హర్షిత ఉన్నారు.

మరణాలను అరికట్టేందుకు కృషి చేయాలి



శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారి కేవీ కృష్ణవేణి

నల్లగొండ టౌన్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో మాతా, శిశు మరణాలను అరికట్టేందుకు ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త కృషి చేయాలని జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి కేవీ కృష్ణవేణి అన్నారు. నల్లగొండ ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణ్ బీ - పడాయి బీ కార్యక్రమంపై అంగన్‌వాడీ టీచర్లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం బుధవారంతో టీఎన్‌జీవోస్ భవన్‌లో ముగిసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లు తమ పరిధిలోని మహిళలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సర్వేలో గర్భిణులకు త్వరగా రిజిస్ట్రేషన్ చేసి వారికి పౌష్టికాహారం అందించాలన్నారు. గర్భం దాల్చిన నాటి నుంచి ప్రసూతి అయి పిల్లలు స్కూలుకు వెళ్లేంత వరకూ వారికి నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. గర్భిణిగా ఉన్నప్పుడు వారి ఆరోగ్యం, పిల్లలు కలిగాక పిల్లల ఆరోగ్యం వారు వయస్సుకు తగిన బరువు, ఎత్తు పెరుగుతున్నారా లేదా ప్రత్యేకంగా గుర్తించాలన్నారు. చిన్నారులకు ఆహారంతోపాటు విద్యను కూడా అందించాలన్నారు. పిల్లలు అక్షరాలను గుర్తించేలా ప్రీస్కూల్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. చిన్నారులకు శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధికి ప్రీస్కూల్ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలన్నారు. వెనకబడిన పిల్లలపై ప్రత్యేకంగా శ్రద్ధ చూపించాలన్నారు. ప్రతీ బిడ్డ సమగ్రంగా ఎదగాలంటే టీచర్లుగా చేయాల్సిన కృషి ఎంతో అవసరమని వివరించారు. కార్యక్రమంలో సీడీపీవో నిర్మల తదితరులు పాల్గొన్నారు.

ఉద్యానకేంద్రంపై

ఉదాసీనత

- మూడేళ్లుగా నిధుల కొరత
- ఆశించిన ఫలితాలకు దూరంగా ఉద్యాన వన కేంద్రం 6

ఆశగా వెళ్లి.. నిరాశతో వెనుదిరిగి



6

తిరుమలగిరి(సాగర్)లోని మార్కెట్‌గోదాం వద్ద యూరియా కోసం బారులు తీరిన రైతులు

మహిళలకు రక్షణ కల్పించాలి



మాట్లాడుతున్న పీవోడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు అనసూయ

- పీవోడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు అనసూయ

నల్లగొండ టౌన్, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): మహిళలకు రక్షణ కల్పించాలని ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) రాష్ట్ర అధ్యక్షురాలు జి. అనసూయ అన్నారు. జిల్లాకేంద్రంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంఘం అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలైనా మహిళలపై వివక్ష, లైంగిక వేధింపులు, దాడులు, హింస, హత్య, అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయని అన్నారు. అందరికీ సమాన విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాలని, మహిళలపై హింస, దాడులు, హత్యలు, అత్యాచారాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో బలమైన పోరాటాలను నిర్మించడానికి రాజకీయ శిక్షణ మహిళలకు అవసరమని అందులో భాగంగానే అక్టోబరు 11, 12వ తేదీల్లో నల్లగొండ జిలా కేంద్రంలో రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. శిక్షణా తరగతులకు రాష్ట్ర నలుమూలల నుంచి 250 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్. సీత మాట్లాడుతూ దేశంలో ఆర్ఎస్ఎస్ నేతృత్వంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం సంస్కరణల పేరుతో సనాతన ధర్మాన్ని తిరిగి ప్రచారాలకు తీసుకొస్తుందన్నారు. అన్ని రకాలుగా మహిళలను అణచివేసిన సనాతన ధర్మం అత్యంత ప్రమాదకరమైందన్నారు. దోపిడీ వ్యవస్థ రద్దు కోసం, పితృస్వామ్య వ్యవస్థను కుల దోయడానికి ప్రగతిశీల మహిళా సంఘం మహిళల్లో రాజకీయ చైతన్యం తీసుకువస్తుందన్నారు. ఈ శిక్షణ తరగతులకు ప్రారంభ ఉపన్యాసంగా పి. సుధారాణి ప్రిన్సిపాల్, వక్తలుగా పీవోడబ్ల్యూ జాతీయ నాయకురాలు వి. సంధ్య, జి. ఝాన్సీ, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి. అనసూయ, అందే మంగ ప్రసంగిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర నాయకురాలు కంచర్ల నర్సక్క, సామ ఉపేంద్ర, బొంగరాల జోష్న, మాగి చైతన్య, కిన్నెర సువర్ణ, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యానకేంద్రంపై ఉదాసీనత

ఉద్యాన పంటలపై అవగాహన కల్పించడంతో సాగు విస్తీర్ణం పెంచేందుకు ఉద్దేశించిన ఉద్యాన వన కేంద్రం ఆశించిన ఫలితాలను సాధించడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండలంలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామ సమీపంలో 117 ఎకరాల్లో ఏర్పాటుచేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యాన వన పరిశోధన కేంద్రం ఉదాసీనతను ఎదుర్కొంటోంది. నీటి వసతి, శాస్త్రవేత్తల లేమితో ముందడుగు పడటం లేదు. మూడేళ్లుగా బడ్జెట్ కేటాయింపుల్లేక నిర్వహణ నామమాత్రంగా సాగుతోంది.

- (ఆంధ్రజ్యోతి-కొండమల్లేపల్లి)


శిథిలావస్థకు చేరిన యంత్రాలు

- మూడేళ్లుగా నిధుల్లేవు
- నీళ్లు లేక మొక్కలకు అందని నీరు
- శాస్త్రవేత్తలతో పాటు వేధిస్తున్న సిబ్బంది కొరత
- సిట్రస్‌పై ప్రయోగాలకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్
- నిలిచిన నిధుల మంజూరు


పల్లి ఉద్యాన కేంద్రంలో

ఉద్యానవన కేంద్రం నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. మూడేళ్లుగా ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు లేవు. దీంతో కనీసం మొక్కలు నీరందించలేని పరిస్థితి. కనీసం కేంద్రానికి నీటిసరఫరా లేక మొక్కలపై సరైన పర్యవేక్షణ కొరవడింది. పూర్తిస్థాయిలో శాస్త్రవేత్తలు అందుబాటులో లేకపోవడంతో నర్సరీలోని మొక్కలపై సరైన పరిశోధన సాగడం లేదు. అంతేకాకుండా మొక్కలపై అవగాహన కల్పించే పరిస్థితులు అంతగానే ఉన్నాయి.

చిట్టడవిని తలపిస్తున్న కేంద్రం

ప్రస్తుతం ఉద్యాన వనం మొత్తం అటవీ ప్రాంతాన్ని తలపిస్తోంది. మొక్కలకు చలువ పందిళ్లుగా వేసే గ్రీన్ షెడ్లు, యంత్రాలు శిథిలావస్థకు చేరాయి. పరిసర ప్రాంతాల్లో పిచ్చి గడ్డి ఏపుగా పెరిగి చిట్టడివిని తలపిస్తోంది. ఇటీవల సిట్రస్‌పై పరిశోధనల ప్రాజెక్టును ఏఐసీఆర్‌పీ కోఆర్డినేటర్ రీసెర్చ్ సంస్థ కొండమల్లేపల్లి ఉద్యానవన కేంద్రానికి మంజూరు చేసింది. దీంతో ల్యాబ్ ఏర్పాటు, మౌలిక సదుపాయాలు బలోపేతానికి, నారింజ రైతులకు ఆధునిక సాంకేతికతను అందించేందుకు ఉపయోగపడుతుందని భావించారు.

కలెక్టర్ నిధులిచ్చినా?

ఉద్యానవనంలో ఏర్పాటుచేసిన మొక్కలకు తగిన నీళ్లు అందక ఎండిపోయే పరిస్థితి నెలకొంది. మొక్కల నిర్వహణ కోసం కేంద్రానికి సమీపంలోని దోనియాలకుంట నుంచి దాదాపు రూ.10లక్షలతో పైప్‌లైన్ ఏర్పాటుచేశారు. అయినా నీరు సరిపోకపోవడంతో అధికారులు విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆగస్టులో రూ.45 లక్షలు అక్కంపల్లి నుంచి చిలకమర్రికి వచ్చే వాటర్ గ్రిడ్ ద్వారా ఉద్యానవనానికి ఇరిగేషన్ పైప్‌లైన్, నీళ్ల నిల్వచేసేందుకు వాటర్‌ట్యాంక్ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. అయితే చిలకమర్రి గ్రిడ్‌కు వచ్చే తాగునీటికి మాత్రమే వినియోగించాలన్న నిబంధన ఉండటంతో మిషన్ భగీరథ అధికారులు అభ్యంతరం తెలిపారు. దీంతో ఇరిగేషన్ అధికారులు ప్రత్యామ్నాయంగా పెళ్లిపాకల రిజర్వాయర్ నుంచి నీటిని తరలించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇక్కడి నుంచి ఉద్యాన కేంద్రానికి నీటి తరలింపు జరిగే నీటి ఇబ్బందులు తొలగిపోనున్నాయి.

శాస్త్రవేత్తలు లేరు, శిక్షణ తరగతుల్లేవు

ఉద్యాన వన కేంద్రం రైతులకు ప్రతీ ఏడాది శిక్షణ తరగతులు నిర్వహించి బత్తాయి, నిమ్మ వివిధ పంటలపై రైతులకు అవగాహన కల్పించాలి. అందుకు ఐదుగురు శాస్త్రవేత్తలు అవసరం కాగా ప్రస్తుతం ఒక్కరే ఉన్నారు. ఇంకా హార్టికల్చర్ స్పెషలిస్టులు పోస్టులు రెండు, ప్లాంట్ ప్రొటెక్షన్ సస్యశామలం చేసేందుకు ఒకరు, సేద్య పరిజ్ఞానం కోసం ఒక శాస్త్రవేత్త పోస్టు ఖాళీగా ఉంది. దీంతో విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టలేకపోవడంతో పాటు యంత్రాలను కూడా వినియోగించే వారు లేక అవి శిథిలావస్థకు చేరుకున్నాయి. అదేవిధంగా 30 మంది కూలీలు అవసరం కాగా కేవలం 10మంది మాత్రమే పనిచేస్తున్నారు. దీంతో కేంద్రంలో గడ్డి, పిచ్చి మొక్కలు తొలగించడంలో తీవ్ర జాప్యం జరిగి పరిసరాలు అధ్వానంగా కనిపిస్తున్నాయి.

ఇక్కడే నాణ్యమైన మొక్కలు

ఉద్యానవన కేంద్రానికి బడ్జెట్ కేటాయింపులు లేకపోవడంతో నిర్వహణ కొరవడింది. నీటి వనరులు కల్పించి, నిధులు అందిస్తే నల్లగొండ జిల్లాకే కాకుండా రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కూడా మొక్కలు సరఫరా చేయవచ్చని అధికారులు పేర్కొంటున్నారు. ఒకప్పుడు బత్తాయి మొక్కలు కొనడానికి ఆంధ్ర ప్రాంతానికి వెళ్లే వారు, కానీ ఇప్పుడు ఆంధ్ర ప్రాంతం నుంచి ఇక్కడికి వచ్చి మొక్కలు తీసుకెళ్తున్నారు. ఈ ఉద్యాన కేంద్రంలో మదర్ ప్లాంట్ మొక్కలు ఇక్కడే పెంచి రంగాపూర్, జంబూరా మొక్కలను అంటుకడుతారు. నాణ్యత ఉండడం వల్లనే దూరప్రాంతాల నుంచి ఇక్కడ కొనుగోలు చేసి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉంటే ప్రైవేట్ నర్సరీల్లో రూ.110 నుంచి రూ.160 వరకు మొక్కను రైతులకు విక్రయిస్తుంటారు. కానీ కొండమల్లేపల్లి ఉద్యాన కేంద్రంలో బత్తాయి రూ.110, నిమ్మ రూ.50లకే విక్రయిస్తున్నారు. మదర్ ప్లాంట్ మొక్క నాణ్యత ఉండడం వల్ల దిగుబడి కూడా బాగా వస్తోంది. అందుకే రైతులు ఇక్కడి నుంచి తీసుకెళ్లడానికి ఇష్టపడుతున్నారు. మిగతా ప్రైవేటు నర్సరీల్లో విత్తనాల నాణ్యత లేకపోవడం, మదర్ ప్లాంట్ నాణ్యత లేకపోవడం వల్ల దిగుబడి ఆశించినంత మేర ఉండటం లేదని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు.

50 రకాల మొక్కలు

ఉద్యానకేంద్రంలో 10 రకాల పండ్ల మొక్కలు పెంచుతారు. ఇందులో నిమ్మ, బత్తాయి అంటు కట్టి పెంచుతారు. దానిమ్మ, సపోటా రెండు రకాలు, రేగుపండ్లు ఎనిమిది రకాలు, నిమ్మ, బత్తాయి రెండురకాలు, కుంకుడు, మామిడి దాదాపు 15 రకాలు, జామ రెండు రకాలు, నేరేడుచెట్లు రెండు రకాలు, ఈత, కలిమే, ఉసిరి, మారేడు, వెలగ, అల్లనేరెడు దాదాపు ఈ రకాల మొక్కలు అన్ని రకాలు కలిపి 50 రకాల మొక్కలకు పెంచుతారు.

ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌తో విద్యార్థులకు అనుభవం

ఇంటర్నషిప్ ప్రోగ్రాం కింద హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ హార్టికల్చర్ కళాశాల నుంచి 29 మంది విద్యార్థులను రీసెర్చ్ కోసం పంపించారు. ఇందులో భాగంగా విద్యార్థులు ఒక్కో గ్రామానికి వెళ్లి అక్కడి రైతులతో మమేకమై వారి పనుల్లో సహాయపడి విజ్ఞానం పొందుతారు. ప్రతీ గురువారం కేంద్రంలో విద్యార్థులు తమ సందేహాలను శాస్త్రవేత్తల ద్వారా నివృత్తి చేసుకుంటారు.


ఇంటర్న్‌షిప్ కోసం, శిక్షణ కోసం వచ్చిన డీలర్లు, విద్యార్థులు(ఫైల్)

కొత్త విషయాలు నేర్చుకుంటున్నాం



కొండమల్లేపల్లి రీసెర్చ్ సెంటర్‌లో శాస్త్రవేత్త రాజా గౌడ్ ఆధ్వర్యంలో ఉద్యాన వన పంటలకు సంబంధించి కొత్త విషయాలు నేర్చుకుంటున్నాం. ఈ కేంద్రంలో నేర్చుకున్న విషయాలను క్షేత్రస్థాయిలో రైతులను కలిసి వారికి అవగాహన కల్పించడంతో పాటు మేమూ అనుభవం పొందుతున్నాం.

- నాగరాజు, అగ్రికల్చర్ డీలర్, వేంపాడు

ధరలు తక్కువ, నాణ్యత ఎక్కువ



కొండమల్లేపల్లిలోని ఉద్యానవన కేంద్రంలో దాదాపు 11 ఏళ్ల కిందట 450 బత్తాయి మొక్కలను కొనుగోలు చేసి దాదాపు 5 ఎకరాల్లో నాటా. ఇప్పటి వరకు బత్తాయి తోట ఏపుగా పెరిగింది. దాదాపు ఎకరానికి 15 టన్నుల దిగుబడి వస్తోంది. కేంద్రంలో మదర్ ప్లాంట్ నాణ్యత కారణంగానే ఇక్కడ కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ప్రైవేటు నర్సరీ మొక్కలతో పోల్చితే ఇక్కడ ధరలు కూడా అందుబాటులో ఉంటాయి.

- రాయపురెడ్డి, రైతు, అక్కంపల్లి గ్రామం

మూడేళ్లుగా బడ్జెట్ లేదు



దాదాపు మూడేళ్ల నుంచి బడ్జెట్ రాకపోవడంతో ఉద్యాన వనాన్ని నిర్వహించలేకపోతున్నాం. ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించి, నీళ్ల వసతి కల్పిస్తే రాష్ట్రంలోనే ఉత్తమ రీసెర్చ్ సెంటర్‌గా తీర్చిదిద్దేందుకు అవకాశం ఉంటుంది. సరిపడా శాస్త్రవేత్తలు అందుబాటులో లేక రైతులకు అవగాహన కల్పించలేకపోతున్నాం. దాదాపు 600 సపోటా మొక్కలపై రూ.లక్ష వరకు ఆదాయం వస్తున్నా అది కూడా ప్రభుత్వానికి చెల్లించడంతో ఇక్కడ పని చేసే కూలీలకు కూడా జీతాలు చెల్లించే పరిస్థితి లేదు. తాగేందుకు వాటర్ బాటిల్‌కు కూడా నా జేబు నుంచే డబ్బులు చెల్లిస్తున్నా.

- రాజాగౌడ్, సీనియర్ సైంటిస్ట్

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

చింతలపాలెం, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలంలోని గుడిమల్కాపురం గ్రామంలో గురువారం జరిగింది. బంధువులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పూజ ప్రకాష్‌రావు(46) రోజు మాదిరిగానే గురువారం ఉదయం పాత నెమలిపురి కృష్ణానది వద్దకు చేపల వేటకు వెళ్లాడు. తిరిగి ఇంటికి వచ్చే సమయంలో తెప్ప(పడవ)పై నుంచి కాలుజారి నదిలో పడడంతో మృతిచెందాడు. అటుగా చేపల వేటకు వెళ్లిన వ్యక్తులు ప్రకాష్‌రావును చూసి బంధువులకు సమాచారం ఇచ్చారు. బంధువులు వచ్చి చూడగా ప్రకాష్‌రావును నది నుంచి బయటకు తీసి చూడగా అప్పటికే మృతిచెందాడు. ప్రకాష్‌రావుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

గుర్రంబోడుతండా పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

మఠంపల్లి, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని గుర్రంబోడుతండా గ్రామపంచాయతీ కార్యదర్శి గోపిరాజునాయక్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీవో వెంకటాచారి బుధవారం తెలిపారు. తండాపంచాయతీ పరిధిలో ఉపాధిహామీ పథకంలో జరిగిన పనుల్లో అవినీతి, అక్రమాలు జరిగాయని పలువురు తండావాసులు కలెక్టర్‌కు సోమవారం ఫిర్యాదు చేయడంతో కార్యదర్శిని సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు. కూలి రాని వారి పేర్లు మస్టర్‌లో నమోదు చేయడం, ఊర్లో లేని వారికి పనులు కల్పించినట్లు మస్టర్ల పేర్లను నమోదు చేసినట్లు ఆరోపణలు రావడంపై చేపట్టిన విచారణలో రుజువు కావడంతో కార్యదర్శిని విధుల నుంచి తొలగిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. కలెక్టర్, పీడీ ఆదేశాల మేరకు గుర్రంబోడుతండా గ్రామపంచాయతీలో విచారణ చేపట్టి నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు.

అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

కోదాడరూరల్, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): ఏపీ నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా తరలిస్తున్న పశువులను సూర్యాపేట జిల్లా కోదాడ పోలీసులు బుధవారం రాత్రి పట్టుకున్నారు. రూరల్ ఎస్‌ఐ గోపాల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రాలోని పోచూరు గ్రామం నుంచి బొలెరో వాహనంలో పది గేదెలు, పది దున్నపోతులను కాళ్లకు బంధించి తీసుకుని తీసుకెళ్తుండగా బుధవారం రాత్రి కోదాడ మండలంలోని అంతరాష్ట్ర చెక్‌పోస్టు వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో పోలీసులు పశువులను గుర్తించి పట్టుకున్నారు. పశువులను తరలిస్తున్న బొలెరో వాహనం డ్రైవర్ చేపల వెంగలరావు, పశువుల వ్యాపారి భాస్కర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

కోదాడరూరల్, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలోని గుడిబండ గ్రామంలో అక్రమంగా పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 30 వేల రూపాయలకు పైగా నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై గోపాల్‌రెడ్డి తెలిపారు. పాత గుడిబండలో అక్రమంగా పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందటంతో పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి, వారి వద్ద నుంచి నాలుగు మోటారు సైకిళ్లు, నాలుగు సెల్‌ఫోను, 30 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకొని నలుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

గరిడేపల్లి, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందాడు. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలో బుధవారం జరిగింది. ఎస్‌ఐ చలికంటి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. నేరేడుచర్ల మండలం పత్తేపురంగ్రామానికి చెందిన ఊరే శ్రీనివాస్(50) మధ్యాహ్నం 12గంటల సమయంలో తన అత్తగారి గ్రామమైన గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామానికి టీవీఎస్‌పై వచ్చి తిరిగి పత్తేపురం గ్రామం ఇంటికి వెళ్తున్న క్రమంలో గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామ శివారులోకి రాగానే సూర్యాపేట వైపు గరిడేపల్లి వైపు వెనుకాల వస్తున్న లారీ ఢీకొంది. శ్రీనివాస్ లారీ కిందపడి అక్కడికక్కడే మృతిచెందాడు. శ్రీనివాస్‌కు భార్య, కూతురు ఉన్నారు. భార్య కళావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

భువనగిరి టౌన్: యాదాద్రిభువనగిరి జిల్లాకేంద్రం భువనగిరి పట్టణ శివారులో నల్లగొండ రోడ్డుపై బుధవారం బైకు-బస్సు ఢీకొని గీత కార్మికుడు మృతిచెందాడు. పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని అనాజిపురం గ్రామానికి చెందిన గీత కార్మికుడు నారగోని బాలయ్యగౌడ్(56) తన బైక్‌పై భువనగిరి నుంచి గ్రామానికి వెళ్తుండగా ఎదురుగా వచ్చిన నల్లగొండ డిపో బస్సు అదుపుతప్పి బాలయ్యగౌడ్ వెళ్తున్న బైక్‌ను ఢీ కొట్టింది. దీంతో తీవ్రంగా గాయపడిన ఆయన అక్కడికక్కడే మృతిచెందాడు. బాలయ్యగౌడ్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నపట్లు పట్టణ ఇన్‌స్పెక్టర్ ఎం. రమేష్ తెలిపారు.

తెలంగాణ అమర వీరులను మరిచిన గత పాలకులు


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేలు

మోత్కూరు, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమంలో రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమర వీరులను గత పాలకులు మరిచారని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు విమర్శించారు. యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరు హైస్కూల్‌చౌరస్తా సమీపంలో తెలంగాణ మలి ఉద్యమంలో తొలి అమరుడు కాసోజు శ్రీకాంతచారి కాంస్య విగ్రహం ఏర్పాటుకు శ్రీకాంతచారి తల్లిదండ్రులు శంకరమ్మ, వెంకటాచారితో కలిసి శంకుస్థాపన చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమే స్ఫూర్తి అన్నారు. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం రాగా 16జిల్లాలతో కూడిన తెలంగాణ 1948 సెప్టెంబరు 17న భారత దేశంలో విలీనమైందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర తొలి, మలి ఉద్యమాల్లో ఈ ప్రాంత ప్రజలు ఎంతో చైతన్యంతో పాల్గొన్నారన్నారు. కొందరు అమరులయ్యారన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మార్కెట్ చైర్‌పర్సన్ నూనెముంతల విమలవెంకటేశ్వర్లు, మునిసిపల్ మాజీ చైర్‌పర్సన్ గుర్రం కవిత, వైస్‌చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, గుండగోని రామచంద్రు, నాయకులు డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహరెడ్డి, అవిశెట్టి అవిలిమల్లు పాల్గొన్నారు.

ఆశగా వెళ్లి.. నిరాశతో వెనుదిరిగి

● యూరియా కోసం బారులు తీరుతున్న రైతులు ● తెల్లవారుజామునే క్యూలైన్‌లో నిలుచున్నా దొరకని టోకెన్లు ● ఉమ్మడి నల్లగొండ జిల్లా యూరియా కోసం రైతుల అగచాట్లు


ఆత్మకూర్(ఎస్) పీఏసీఎస్ కేంద్రం వద్ద యూరియా కోసం గుమికూడిన రైతులు

యూరియా కోసం ఆశగా వెళ్తున్న రైతులు నిరాశతో వెనుదిరుగుతున్నారు. యూరియా వచ్చిందని తెలిసిన రైతులు తెల్లవారుజామునే పీఏసీఎస్ కేంద్రాలు, మన గ్రోమోర్ దుకాణాల వద్దకు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ క్యూలైన్‌లో నిల్చొన్నా యూరియా దొరకడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా యూరియా కోసం రైతుల ఆగచాట్లు పడుతున్నారు.

తిరుమలగిరి(సాగర్), సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా తిరుమలగిరి(సాగర్)లో బుధవారం యూరియా సరఫరా చేసేందుకు రైతులకు టోకెన్లు ఇచ్చేందుకు స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు గోదాం వద్ద ఏర్పాట్లు చేశారు. పెద్దఎత్తున మహిళలతోపాటు రైతులు తెల్లవారుజాము నుంచే టోకెన్లు ఇచ్చే పాయింట్ వద్దకు రావడంతో ఏం చేయాలో పాలుపోక వ్యవసాయాధికారులు టోకెన్లు ఇవ్వడం ఆపేశారు. ఈ క్రమంలో సాగర్ సర్కిల్ సీఐ శ్రీనునాయక్, ఎస్‌ఐ వీరశేఖర్ రైతులను క్యూలో నిల్చొబెట్టి టోకెన్లతోపాటు యూరియాను రైతులకు అందించేలా చర్యలు చేపట్టారు. గోదాముల్లో యూరియా నిల్వలను బట్టి రైతులకు టోకెన్లు ఇస్తుండడంతో కొద్దిమంది రైతులకే యూరియా అందే పరిస్థితి నెలకొంది. తెల్లవారుజామున క్యూలో నిల్చొన్నప్పటికీ తమ దాక వచ్చేసరికి టోకెన్లు అయిపోతుండడంతో రైతులు ఉసూరుమంటూ తీవ్ర నిరాశతో బాధపడుతున్నారు.

కొండమల్లేపల్లి: నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండలకేంద్రంలోని స్థానిక సహకార వ్యవసాయ కేంద్రం ఆవరణలో రైతులు యూరియా కోసం ఉదయం ఐదు గంటల నుంచి చెప్పులను క్యూ లైన్‌లో ఉంచి యూరియా కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. స్థానిక వ్యవసాయ అధికారి జానకిరాములు కేంద్రంలో ఉన్న యూరియాను రైతులకు టోకెన్ల ద్వారా పంపిణీ చేశారు.

రైతుల బారులు

గుండాల: యాదాద్రిభువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని పీఏసీఎస్ కేంద్రానికి బుధవారం యూరియా వచ్చిందని తెలుసుకున్న రైతులు పెద్దసంఖ్యలో కేంద్రానికి చేరుకున్నారు. ఒక్కో పాస్‌పుస్తకాన్ని రెండు బస్తాల చొప్పున అధికారులు యూరియాను పంపిణీ చేశారు. యూరియా దొరకకపోవడంతో వరి, పత్తి చేను పెరగడం లేదని, దీంతో దిగుబడిపై తీవ్రంగా ప్రభావం చూపే పరిస్థితి వస్తుందని రైతులు తెలిపారు.

యూరియా కోసం రైతుల ధర్నా

మద్దిరాల: యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలకేంద్రంలోని సూర్యాపేట-దంతాలపల్లి రహదారిపై రైతులు ధర్నా చేశారు. పోలీసులు అక్కడికి చేరుకొని యూరియా అందే విధంగా కృషి చేస్తామని సర్దిచెప్పడంతో రైతులు ధర్నా విరమించారు. సమయానికి యూరియా పొలంలో వేయకపోతే దిగుబడి రాదని ఆవేదన వ్యక్తం చేశారు. రోజుల తరబడి యూరియా కోసం తిరుగుతున్నామని తెలిపారు.

మూడు రోజులుగా సరఫరా లేక..

ఆత్మకూర్(ఎస్): సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్) మండలంలో రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారు. మూడు రోజులుగా యూరియా మండలానికి సరఫరా లేకపోవడంతో కొందరు రైతులు పీఏసీఎస్ కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. ఆధార్‌కార్డులు, పట్టాదారు పాస్‌పుస్తకాల జిరాక్స్‌లను వరుసలో ఉంచి రాత్రి పీఏసీఎస్ కేంద్రాల వద్ద నిద్రిస్తున్నారు. వ్యవసాయ పనులను వదులుకొని రాత్రి పగలు తేడా లేకుండా పీఏసీఎస్ కేంద్రాల వద్ద ఎదురుచూస్తున్నారు. బుధవారం వ్యవసాయ శాఖ అధికారులు, పోలీసులు టోకెన్ విధానంలో రైతులకు యూరియా ను పంపిణీ చేశారు.

నూతన్‌కల్‌లో రాస్తారోకో


నూతన్‌కల్‌లో రాస్తారోకో చేస్తున్న రైతులు

నూతనకల్: యూరియా కోసం రైతులు సూర్యాపేట నూతన్‌కల్ మండలకేంద్రంలోని ప్రనధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రతి రోజు యూరియా కోసం క్యూలో నిలబడాల్సి రావడం దురదృష్టకరమన్నారు. వర్షం వచ్చినా రైతులు రాస్తారోకో నిర్వహించారు. సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ నాయకులు మద్దతు తెలిపారు.

ఈ రాత్రి వచ్చి ఇక్కడే ఉన్నా



నేను నాలుగు ఎకరాలు నాటు వేశాను. ఇంత వరకు ఒక్కసారి కూడా యూరియా వేయలేదు. ఉదయం వస్తే దొరుకుతుందో లేదోనని ఈ రాత్రి వచ్చి ఇక్కడే నిద్రిస్తున్నాను. ప్రభుత్వం రైతులకు యూరియా సరఫరా చేయాలి

● లింగమల్లమ్మ, మహిళా రైతు అన్నారం

రోజూ వస్తున్నా ఒక్క బస్తా కూడా దొరకలేదు



నేను నాలుగు ఎకరాలు వరి నాటు వేశాను. యూరియా వేసే అదను దాటిపోతోంది. యూరియా కోసం రోజూ వస్తున్నా. ఇంత వరకు ఒక్క బస్తా దొరకలేదు. తుంగతుర్తి మా గ్రామానికి 15కిలో మీటర్ల దూరం ఉండటంతో ఈ రాత్రి వచ్చి ఇక్కడే పడిగాపులు గాస్తున్నాను

● శ్రీనివాస్, రైతు, గొట్టిపర్తి.


కొండమల్లేపల్లిలో యూరియా కోసం ఎగబడుతున్న రైతులు

రాత్రంతా పీఏసీఎస్ వద్దే..


తుంగతుర్తి సింగిల్ విండో కార్యాలయం వద్ద నిద్రిస్తున్న రైతులు

తుంగతుర్తి: యూరియా వస్తుందని తెలియడంతో రైతులు సూర్యాపేట జిల్లా తుంగతుర్తి సింగిల్ విండో కార్యాలయం వద్ద బుధవారం రాత్రంతా నిద్రించారు. మహిళా రైతులు, వృద్ధులు సైతం సింగిల్‌విండో గోదాంకు చేరుకుని లైనులో చెప్పులు, రాళ్లు, ఇటుక పెళ్లలు పెట్టి వాటిని ఇతరులు తీయకుండా అక్కడే కాపలాగా పడుకున్నారు. దోమలు కుడుతుంటే, నేల మీద నిద్రించారు. ఉదయాన్నే వద్దామంటే తాము పది, 15 కిలోమీటర్ల దూరం నుంచి వచ్చేప్పటికి స్థానికులే లైనులో బారులు తీరి నిల్చుంటారని, వారికే దొరికి, తమవరకు వచ్చేసరికి అయిపోతుందన్న బాధతో రైతులు రాత్రి పది గంటలకే యూరియా గోదాం వద్దకు చేరుకుని పడిగాపులు కాస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ


మాట్లాడుతున్న సీపీఎం నాయకురాలు బృందా కారత్

సీపీఎం పొలిట్ బ్యూరో మాజీ సభ్యురాలు బృందా కారత్

నల్లగొండ రూరల్, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): భూమికోసం భుక్తి కోసం నాడు జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను బీజేపీ వక్రీకరిస్తోందని సీపీఎం పొలిట్‌బ్యూరో మాజీ సభ్యురాలు బృందా కారత్ అన్నారు. నల్లగొండ జిల్లాకేంద్రంలోని సుభాష్ విగ్రహం వద్ద బుధవారం నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభలో మాట్లాడారు. సెప్టెంబరు 17వ తేదీ దేశ చరిత్రలో నిలిచిందన్నారు. దేశానికి 1947 ఆగస్టు 17న స్వాతం త్ర్యం వస్తే హైదరాబాద్ సంస్థానానికి సెప్టెంబరు 17న 1948న ఇండియన్ యూనియన్‌లో విలీనమైందన్నారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ తెలంగాణ సాయుధ పోరాటంపై అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. వీర తెలంగాణ పోరాటం ముస్లిం రాజు, హిందువులకు మధ్య జరిగిన పోరాటమని చిత్రీకరించేందుకు యత్నిస్తున్నారన్నారు. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌కు ఎలాంటి సంబంధం లేదన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మీ, నాయకులు బొంత చంద్రారెడ్డి, ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నారి ఐలయ్య, పాలడుగు నాగార్జున, కందాల ప్రమీల, సయ్యద్ హాషం, పాలడుగు ప్రభావతి, చిన్నపాక లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, ఎండీ సలీం, దండంపల్లి సత్తయ్య, కొండ అనురాధ పాల్గొన్నారు.

మతోన్మాదులకు మాట్లాడే హక్కు లేదు

సూర్యాపేట అర్బన్: తెలంగాణ సాయుధ మహోన్నత పోరాటంపై మతోన్మాదులకు మాట్లాడే నైతిక హక్కు లేదని సీపీఎం జాతీయ నాయకురాలు, మాజీ ఎంపీ బృందాకారత్ అన్నారు. సూర్యాపేట జిల్లాకేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, వాస్తవాలు వక్రీకరణ అనే అంశంపై నిర్వహించిన సెమినార్‌లో మాట్లాడారు. 1946 సెప్టెంబరు 11 నుంచి 1951 సెప్టెంబరు 17వరకు జరిగిన వీరోచిత వీరతెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మచ్చుకైనా కనిపించని మతోన్మాదులు ఆ పోరాటానికి వారసులమంటూ ప్రజలను మభ్యపెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. 1913లో హిందూ మహాసభ, 1925లో ఆర్‌ఎస్‌ఎస్, 1951లో జనసంఘ్ ఏర్పడితే ఆ పోరాటం జరిగిన కాలంలో మీరెందుకు ఆ పోరాటంలో పాల్గొనలేదని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్సీ చెరుకుపల్లి సీతారాములు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి మాట్లాడారు. సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, ములకలపల్లి రాములు, నాగారపు పాండు, శేఖర్‌రావు పాల్గొన్నారు.

దేవస్థానానికి ఆటోల బాకీ రూ. 31.42లక్షలు

యాదగిరిగుట్ట, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వం సుమారు రూ.1,200కోట్లతో యాదగిరిగుట్ట ఆలయ పునర్నిర్మాణం చేపట్టింది. నిర్మాణాలు జరిగేట ప్పుడు అన్ని రకాల వాహనాలతో పాటు ఆటోలను కూడా కొండపైకి అను మతిం చలేదు.2023లో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల జీవనో పాధిని దృష్టిలో పెట్టుకొని కొండపైకి ఆటోలు ప్రతినెలా కొంత రుసుం చెల్లించాలనే షరతుతో అనుమతిచ్చింది. అప్పటి నుంచి కొండపైకి కిందికు భక్తు లను చేరవేసేందుకు 287 పెట్రోల్ ఆటో లను కార్మికులు వినియోగి స్తున్నారు. ఎనిమిది యూనియన్లుగా ఆవిర్భ వించగా, రెండు యూనియన్లు కిస్తులు చెల్లించలేదు. ఇదే అంశంపై యూనియన్ల మధ్య తర్జనభ ర్జన సాగుతోంది. ఎనిమిది నెలలకు ఆటో యూనియన్లు మొత్తం రూ.31.42లక్షలు దేవస్థానానికి బాకీ పడ్డాయి. గత జనవ రిలో రూ.3.02లక్షలు చెల్లించిన యూని యన్లు, విగతా రూ. 1,28,500తో పాటు ఫిబ్రవరి నుంచి ఆగస్టు చివరి వరకు కూడా చెల్లించలేదు. దేవస్థానంతో యూని యన్ల చేసుకున్న ఒప్పందం మేరకు ప్రతి నెలా రూ.4,30,500 కిస్తులు వాయిదా పడ్డాయి. కాగా బాకీ మూడు రోజుల్లో చెల్లించాలని అధికారులు నోటీసులు అందించారు.

బడిని ప్రకృతి గుడిగా మలిచి

● పాఠశాల ప్రాంగణంలో కిచెన్‌గార్డెన్, ఇతర మొక్కల పెంపకం ● సీసీ కెమెరాలతో పాఠశాల పనితీరు పర్యవేక్షణ

గుడి లాంటి బడిని కాపాడాలని సంకల్పించాడు ఆ ప్రధానోపాధ్యాయుడు. పాఠశాల ఆవరణలో రాత్రిపూట కొనసాగుతున్న అసాంఘిక కార్యకలాపాలకు ఎలాగైనా అడ్డుకట్ట వేయాలని నిర్ణయించుకున్నాడు. పాఠశాల ఆవరణలో కిచెన్ గార్డెన్ చేపట్టారు. పాఠశాల పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రతతో ముందుకు సాగుతున్నారు యాదాద్రిభువనగిరి జిల్లా తుర్కపల్లి తుర్కపల్లి మండలంలోని రుస్తాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కేతావతు రవీందర్‌నాయక్.

● ఆంధ్రజ్యోతి, తుర్కపల్లి

పాఠశాలకు కాపలాదారు లేకపోవడంతో పాఠశాల ఆవరణలో మందుబాబులు మద్యం తాగి, సీసాలు పగులగొట్టి పడవేయడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురయ్యేవారు. దీనిని గమనించిన హెచ్‌ఎం పాఠశాల ప్రాంగణంలో కిచెన్ గార్డెన్ పెంపకం చేపట్టారు. కొత్తిమీర, మెంతికూర వంటి ఆకుకూరలు పెంచుతున్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడానికి పాఠశాల ప్రాంగణంలోనే కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి అందులో వేసిన ఆకు కూరలను ప్రతిరోజూ మధ్యాహ్న భోజనంలో వాడతారు. పాఠశాల ప్రాంగణంలో షోకేజ్, పూల మొక్కలను పెంచి పాఠశాలలో అహ్లాదకరమైన వాతావరణం పెంపొందించారు. మొక్కలకు నీరు పట్టడానికి ఆటోమెటిక్ అండర్ డ్రైనేజీ పైపులైన్ ఏర్పాటు చేశారు.

నిరంతర పర్యవేక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు

విద్యార్థులకు కంప్యూటర్ డిజిటల్ బోధన చెప్పడానికి ఉపయోగపడే విలువైన మూడు ఐఎఫ్‌పీ(ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్)లు ఉన్నాయి. ఒక్కోదాని విలువ సుమారు రూ.2.75లక్షలు ఉంటుంది. వీటికి రక్షణ లేకుండా పోతోందని భావించిన హెచ్‌ఎం రూ.20వేలతో పాఠశాల లోపల ఒకటి, కిచెన్ గార్డెన్‌ను పర్యవేక్షించడానికి పాఠశాల పరిసరాలలో మూడు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. తన మొబైల్ ఫోన్ ద్వారా పర్యవేక్షిస్తారు. ప్రతి పీరియడ్‌కు ఉపాధ్యాయులలో ఎవరో ఒకరు గంట కొట్టాల్సిన పరిస్థితి ఉండడంతో రూ. వెయ్యితో కాలింగ్ బెల్ కూడా ఏర్పాటు చేశారు. దీంతో పాటు పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థిపై నిరంతరం నిఘా ఉంటుంది.


పాఠశాలలో ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్ (ఇన్‌సెట్లో) బెల్, సీసీ కెమెరాలు

ప్రతి విద్యార్థిపై పర్యవేక్షణ ఉంది



పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థిపై శ్రద్ధ పెట్టి వారిలో క్రమశిక్షణ పెంపొందేలా చర్యలు చేపడుతున్నాం. పాఠశాలకు వచ్చిన ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులకు సమాచారం లేకుండా వెళ్లే పరిస్థితి ఉండదు. పాఠశాల ప్రాంగణంలోకి ఎవరు వస్తున్నారో, ఎవరు పోతున్నారో తెలుసుకునే అవకాశముంటుంది. ● కేతావతు రవీందర్‌నాయక్, హెచ్‌ఎం.

మమ్మల్ని గుర్తించండి సారూ

● గిరిజన గురుకుల పార్ట్‌టైం ఉద్యోగుల వేడుకోలు ● పనికి తగిన వేతనాలు ఇవ్వాలి



దేవరకొండ, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): గిరిజన గురుకులాల్లో 20 సంవత్సరాలుగా పార్ట్‌టైం ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నాం. పనికి తగిన వేతనం అందజేసి రెగ్యులర్ చేయాలని గిరిజన గురుకులాల్లో పనిచేస్తున్న పార్ట్‌టైం ఉద్యోగులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. గిరిజన గురుకులాలలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 140 మంది రాష్ట్రంలో 1600 మంది పార్ట్‌టైం ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. వారికి నెలకు ప్రభుత్వం రూ.18,200 చెల్లిస్తుంది. పనికి తగిన వేతనం అందజేయాలని కొన్నేళ్లుగా ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తున్నా తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని పార్ట్‌టైం ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రస్తుత పరిస్థితుల్లో వేతనం సరిపోవడం లేదని వాపోతు న్నారు. వేతన సరిపోక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనికి తగిన వేతనాలు అందజేసి పర్మినెంట్ చేయాలని మినిమం పేస్కేలు రూ.53వేలు అందజేయాలని వారు కోరుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన గురుకులాల్లో పార్ట్‌టైం ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఉపాధ్యాయుల వేతనాలు పెంచి పర్మినెంట్ చేసి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

పనికి తగిన వేతనం అందజేయాలి



పనికితగిన వేతనం అందజేయాలి. 20 సంవత్సరాలకు పైగా గిరిజన గురుకులాలలో పార్ట్ టైం ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నాం. రెగ్యులర్ ఉపాధ్యాయుల మాదిరిగానే పనిచేస్తున్నాం. వేతనాలు పెంచడం లేదు. పర్మినెంట్ చేసి సమస్య పరిష్కరించాలి.

● మాత్యనాయక్, గిరిజన గురుకులాల పార్ట్‌టైం ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు

ఉపాధ్యాయులను పర్మినెంట్ చేయాలి



గిరిజన గురుకులాల్లో 20 ఏళ్లుగా పనిచేస్తున్నాం. తక్కువ వేతనం ఇస్తున్నారు. ప్రస్తుత పరిస్థితికి ఆ వేతనం సరిపోవడం లేదు. పనికి తగిన వేతనం అందజేసి పర్మినెంట్ చేసి మా సమస్యను పరిష్కరించాలి. ప్రభుత్వం మా సమస్యను సానుకూలంగా స్పందించాలి.

మంగ్తానాయక్, పార్ట్‌టైం ఉపాధ్యాయుడు

ఏఈవోలకు విభాగాల కేటాయింపు

యాదగిరిగుట్ట, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో ఐదుగురు ఏఈవోలకు వివిధ విభాగాలు కేటాయించారు. ఇటీవల ఉద్యోగోన్నతి పొందిన ఇద్దరు ఏఈవోలకు కూడా విభాగాలు కేటాయించారు. నలుగురు ఏఈవోలు ఉండగా, గత నెల గజ్వేల్లి రమేష్‌బాబు ఏఈవో హోదాలో ఉద్యోగ విరమణ చేయగా ముగ్గురు ఏఈవోలు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కొత్తగా ఇద్దరి పర్యవేక్షకులకు ఏఈవోలుగా పదోన్నతి లభించింది. కాగా, ఏఈవో జూశెట్టి కృష్ణకు కొండకింద గోదాం, కల్యాణకట్ట, అన్నదానం, లక్ష్మీపుష్కరిణి, గజ్వేల్లి రఘుకు పరిపాలన, ప్రధానాలయం, శాశ్వత పూజలు, విరాళాల సేకరణ, శివాలయం, గరుడ ట్రస్టు విభాగాలు అప్పగించారు. ప్రతాప నవీన్‌కుమార్‌శర్మకు ప్రసాదాలు, ప్రొటోకాల్, ఆన్‌లైన్ టికెట్ సేవలు, శంకర్‌నాయక్‌కు అద్దె గదులు, వ్రత పూజలు, వాహన పూజలు, ఆర్టీసీ బస్సుల నిర్వాహణ టోల్‌గేట్ విభాగాలు, నాగుల మహేష్‌గౌడ్ కొండపైన, కింద శానిటేషన్, పాతగుట్ట, గోశాల, దబ్బకుంటపల్లి తదితరాలు కేటాయించారు. కాగా, 14మంది పర్యవేక్షకులకు 12 మంది విధులు నిర్వహిస్తుండగా ముగ్గురు పర్యవేక్షకులు డిప్యుటేషన్‌పై ఇక్కడకు రాగా మరో ఇద్దరు సీనియర్ అసిస్టెంట్లకు పర్యవేక్షకులుగా పదోన్నతి కల్పించనున్నారు.

మిట్స్‌లో క్యాంపస్ జాబ్‌మేళా



ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న ప్రతినిధులు

చిలుకూరు, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం మిట్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో బుధవారం దివీస్ ఫార్మా లాబోరేటరీస్ సహకారంతో ఫార్మసీ జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రాత పరీక్ష, ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేశారు. జాబ్‌మేళాకు వివిధ కళాశాలల నుంచి 280 మంది విద్యార్థులు పాల్గొనగా 72మందిని ఎంపి క చేసినట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ మధిర ప్రీతిరెడ్డి, ప్రిన్సిపాల్ చిర్రా కేశవరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి,,ఫార్మసీ ప్రిన్సిపాల్ భద్రంరాజు రాము, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

దండు మైసమ్మ ఆలయం వద్ద వేలం పాట

ఆత్మకూర్(ఎస్), సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్) మండలంలోని దండు మైసమ్మ ఆలయం వద్ద వివిధ హక్కుల కోసం బుధవారం వేలం నిర్వహించారు. తలనీలాల సేకరణ హక్కు కోసం రూ. 11 లక్షలు, కొబ్బరి చిప్పలు రూ.6.60 లక్షలు, పూలు, పండ్ల విక్రయ హక్కు కోసం రూ. 5.55 లక్షలు, పాట పడారు. కాగా కొబ్బరి కాయలు, పూజ సామాగ్రి, వేలం పాటలు సరైనా ధర రాకపోవడంతో వాయిదా పడ్డాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, ఈవో జయరామయ్య, నల్లగొండ డివిజన్ ఇన్‌స్పెక్టర్ బి సుమతి, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లిలో వాహనాల తనిఖీ


వాహనాలు తనిఖీ చేస్తున్న అధికారులు

కొండమల్లేపల్లి, సెప్టెంబరు17 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్రంలో నల్లగొండ ఆర్టీవో అధికారులు బుధవారం వాహనాల తనిఖీ చేశారు. స్థానిక సాగర్ రోడ్డులో శక్రునాయక్ బంక్ వద్ద 167వ జాతీయ రహదారిపై అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఆర్.చిరంజీవి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. సరైన పత్రాలు లేని సుమారు 8 వాహనాలకు జరిమానా విధించి వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ తనిఖీల్లో అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ట్రైనీ ఇన్‌స్పెక్టర్ టి.సతీష్‌కుమార్, ఎస్.శ్రీకాంత్, పి.ప్రసాద్, మురారి, కానిస్టేబుల్ నరసింహ పాల్గొన్నారు.

జీవితాన్ని ప్రజలకు అంకితం చేసిన రావి

రావి నారాయణరెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంపీ చామల, ఎమ్మెల్యే కుంభం, ఎమ్మెల్సీ సత్యం, కలెక్టర్ హనుమంతరావు


బొల్లేపల్లిలో రావి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ చామల, ఎమ్మెల్సీ నెల్లికంటి, ఎమ్మెల్యే కుంభం, కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి రూరల్, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): సంపన్న కుటుంబంలో జన్మించి, విలాసాలు ఉన్నా తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేసిన మహా నేత రావి నారాయణరెడ్డి అని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి కొనియాడారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి మండలం రావి స్వగ్రామమైన బొల్లేపల్లిలో రావి నారాయణరెడ్డి కాంస్య విగ్రహాన్ని బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు పర్యాయాలు ఎంపీగా, ఎమ్మెల్యేగా ఎన్నికై దేశంలోనే ఆదర్శ నేతగా పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నారని కొనియాడారు. పద్మ విభూషణ్ అవార్డును పొందడంతో 1952వ సంవత్సరంలో నెహ్రూ సూచనల మేరకు పార్లమెంట్ నూతన భవనాన్ని ప్రారంభించిన గొప్ప వ్యక్తి అన్నారు. జాతీయ స్థాయిలో అత్యున్నత నాయకుడిగా గుర్తింపు తేవడం గర్వకారణ మన్నారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, కలెక్టర్ మంత్రిప్రగడ హనుమంతరావు, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని నారాయణరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ రేఖ బాబురావు, రావి నారాయణరెడ్డి సేవా సంస్థ అధ్యక్షుడు చెరుకుపల్లి శ్రీనివాస్, టీజీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావి సురేందర్‌రెడ్డి, రావి వేణుగోపాల్‌రెడ్డి, గడ్డమీది వీరస్వామి, చెరుకుపల్లి మహేశ్, ఎలిమినేటి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జనావాసాల్లోకి మొసలి..


జాలకోటితండాలో జనావాసాల్లోకి వచ్చిన మొసలి

అడవిదేవులపల్లి, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా అడవిదేవుపల్లి మండల శివారులోని టెయిల్‌పాండ్ బ్యాక్ వాటర్ సమీపంలోని జాలకోటితండాలో బుధవారం జనావాసాలలోకి మొసలి వచ్చింది. దీంతో గ్రామస్థులు భయాందోళనకు గురై కర్రలతో కొట్టారు.. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో టెయిల్ పాండ్ బ్యాక్ వాటర్‌కు వంద మీటర్ల దూరంలో ఉన్న గ్రామస్థులకు నష్ట పరిహారం అందించి ఫెన్సింగ్ వేస్తామని హామీ ఇచ్చిందని, కానీ ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం స్పం దించి బ్యాక్‌వాటర్ గ్రామాలైన జాలకోటితండా, నడిగడ్డ, చిట్యాల గ్రామాల ప్రజలకు పరిహారం అందించడంతోపాటు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి గ్రామాల్లోకి మొసళ్లు, పాములు రాకుండా చర్యలు చేపట్టి తమను రక్షించాలని కోరుతున్నారు.

వేరుశనగ సాగులో మెళకువలు పాటించాలి


వేరుశనగ సాగుపై అవగాహన కల్పిస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు

మోతె,సెప్టెంబరు17(ఆంధ్రజ్యోతి):వేరుశనగ సాగులో రైతు లు మెళకువలు పాటించాలని గడ్డిపల్లి కేవీకే శాస్త్రవేత్తలు కిరణ్, ఆదర్శ్ అన్నారు. సూర్యాపేట జిల్లా మోతె మండలం రావిపహాడ్‌లో బుధవారం వేరుశనగ సాగును పరిశీలించి మాట్లాడారు. రైతులు పంటమార్పిడి అవలంబించడం ద్వారా దిగుబడి పెరుగి భూమిసారవంతమవుతుందన్నారు. నూనెగింజల మోడల్ విలే జ్ ఏర్పాటు కింద రైతులకు ఉచితంగా జిగురు అట్టలు, వేపనూనె, సోలార్ దీపం శాస్త్రవేత్తలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త సిబ్బంది సంతోష్, రైతులు మల్లారావు, నగేష్, పాపిరెడ్డి, గురువయ్య పాల్గొన్నారు.

మట్టపల్లిలో శాస్త్రోక్తంగా నిత్య కల్యాణం

మఠంపల్లి, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): మట్టపల్లి లక్ష్మీ నర్సింహస్వామి నిత్యకల్యాణం బుధవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. దివ్యమూర్తులను ఆలయ ప్రదక్షిణ చేయించారు. మహిళలు రాజ్యలక్ష్మి అమ్మవారికి కుంకుమార్చనలు చేశారు. క్షేత్రానికి వచ్చిన భక్తులు కృష్ణానదిలో స్నానాలు ఆచరించి ఈశ్వరుడికి, స్వయంభువుడికి జరిగిన అభిషేకాల్లో పాల్గొన్నారు. మధ్యాహ్నం మహానివేదనలు తీర్థప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త చెన్నూరిమట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో సిరికొండనవీన్, వేదపండితులు, అర్చకులు, ఉద్యోగులు, సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

మిర్యాలగూడ అర్బన్, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): ఆరోగ్య మహిళ సమాజ నిర్మాణమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వస్థనారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్‌తో కలిసి నల్లగొండ జిల్లా మిర్యాలగూడలోని స్థానిక ఏరియా ఆస్పత్రిలో మంగళవారం ప్రారంభించారు. ప్రజారోగ్య పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలతోపాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన చర్యలు చేపడుతుందన్నారు. అక్టోబరు 2 వరకు నిర్వహించే స్వస్థ నారీ సశక్త్‌పరివార్ అభియాన్ వైద్య శిబిరాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలతోపాటు చిన్నారుల్లో ఆరోగ్య లోపాలను వైద్యశిబిరాల్లో గుర్తించి సంరక్షణకు అవసరమైన చర్యలను చేపడతారన్నారు. మహిళ ఆరోగ్య సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో రవి, ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్ సమరద్, డీటీసీఓ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డెమో డాక్టర్ తిరుపతయ్య, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, డాక్టర్ అరుంధతి, సీడీపీవో మమత తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలి

కొండమల్లేపల్లి, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): నిజామాబాద్‌లో ఈనెల 27న నిర్వహించే మార్కెట్ హమాలీల రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి పిలుపునిచ్చారు. నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మార్కెట్ యార్డులో బుధవారం జరిగిన హమాలీ కార్మికుల సమావేశంలో మాట్లాడారు. ఏఐటియూసి నిరంతర సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ మార్కెట్‌లలో పని చేసే దుడువాయి చాట్ స్వీపర్ హమాలీ కార్మికులకు రూ.5లక్షల బీమా సౌకర్యం కల్పించాలన్నారు. అసంఘటిత రంగంలో పని చేస్తున్న హమాలీ కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించాలన్నారు. కార్యక్రమంలో ఆర్. బాలు, నాను, చందర్, నరసింహా, బాషా, సైదయ్య భద్రు, శంకర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠినచర్యలు


విచారణ నిర్వహిస్తున్న సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్

మిర్యాలగూడరూరల్, మిర్యాలగూడ అర్బన్, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని చట్టరీత్యా కఠినచర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ హెచ్చరించారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని తడకమళ్ల గ్రామంలో సబ్‌కలెక్టర్ నారాయణ్‌అమిత్, డీఎస్పీ రాజశేఖర్‌రాజుతో కలిసి బుధవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మండలంలోని తడకమళ్ల గ్రామం నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను పట్టుకొని సీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాకు పాల్పడకూడదని, ప్రభుత్వ నిబంధనలను ఉల్లఘించి ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సహజ వనరులను సంరక్షించడంలో ప్రజలు సహకరించాలని అన్నారు. వారి వెంట తహసీల్దార్ సురేష్‌కుమార్, రూరల్ సీఐ పీఎన్‌డీ ప్రసాద్, ఎస్‌ఐ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరీశుడికి లక్ష పుష్పార్చన


పుష్పాలంకరణలోని స్వామికి హారతి నివేదిస్తున్న ప్రధానార్చకుడు కాండూరి వెంకటాచార్యులు

యాదగిరిగుట్ట, సెప్టెంబరు 17(ఆంధ్యజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామికి బుధవారం లక్ష పుష్పార్చన శాస్త్రోక్తంగా నిర్వహించారు. అత్యంత ప్రీతికరమైన ఏకాదశి పర్వదినాన ప్రధానాలయ ముఖమండపంలో ఉత్సవమూర్తులను దివ్యమనోహరంగా అలంకరించిన అర్చకులు ప్రత్యేక వేదికపై అధిష్టింపజేశారు. వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ వివిధ రకాల పుష్పాలతో లక్ష పుష్పార్చన చేపట్టారు. పాంచరాత్రాగమ రీతిలో గంటపాటు పూజా పర్వం కొనసాగింది. ఈ విశేష పూజల్లో పాల్గొన్న భక్తులకు స్వామి పరిపూర్ణ అనుగ్రహం లభిస్తుందని ప్రధానార్చకుడు కాండూరి వెంకటాచార్యులు వివరించారు.

ఆలయంలో శాస్త్రోక్తంగా నిత్య పూజలు

స్వామివారి దివ్యక్షేత్రంలో నిత్య కైంకర్యాలు పాంచారాత్రగమశాస్త్ర రీతిలో వైభవంగా నిర్వహించారు. ప్రధానాలయ నైరుతి దిశలో అష్టభుజి ప్రాకార మండపంలో ఉత్సవమూర్తులను దివ్యమనోహరంగా అలంకరించి మంగళవాయిద్యాల నడుమ సేవోత్సవం చేపట్టారు. ఉత్సవమూర్తులను కల్యాణ మండపంలో అధిష్టింపజేసి, విష్వక్సేనుడి తొలిపూజలతో కల్యాణతంతు కొనసాగింది. కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు స్వామివారి శేషవస్త్రాలు, ఆశీర్వచనం అందజేశారు. ప్రభాతవేళ గర్భాలయంలో స్వామిఅమ్మవార్లను సుప్రభాత సేవతో మేల్కొలిపి అర్చకులు నిజాభిషేకం, నిత్యార్చనలు చేపట్టారు. పాతగుట్ట ఆలయంలో నిత్య పూజలు సంప్రదాయ రీతిలో చేపట్టారు.. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ. 42,98,522 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో ఎస్. వెంకట్రావు తెలిపారు.

జాతీయ జెండా ఆవిష్కరణ

ప్రజా పాలనలో దినోత్సవంలో భాగంగా కొండపైన ప్రొటోకాల్ కార్యాలయం ఎదురుగా జాతీయ జెండాను ఆలయ అనువంశిక ధర్మకర్త భాస్కరాయణీ నరసింహమూర్తి ఆవిష్కరించారు. ముందుగా జెండా వద్ద వేద మంత్ర పఠనాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జెండా ఆవిష్కరించగా కార్యక్రమంలో ఆలయ డీఈవో దోర్బల భాస్కరశర్మ, ఏఈవోలు జూశెట్టి క్రిష్ణ, గజ్వేల్లి రఘు, సివిల్, ఎలక్ట్రికల్ విభాగం ఈఈలు జిల్లెల దయాకర్‌రెడ్డి, ఊడెపు వెంకటరామరావు, పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

యాదగిరిగుట్టలో ఉట్లోత్సవం..రుక్మిణీ కల్యాణం

యాదగిరిగుట్ట, పాతగుట్ట లక్ష్మీనరసింహ స్వామివారి ఉభయ దేవాలయంలో బుధవారం సంప్రదాయ పర్వాలు వైభవంగా నిర్వహించారు.. స్వామివారి సన్నిధిలో సాయంత్రం ఉట్లోత్సవం నిర్వహించారు. అనంతరం ప్రధానార్చక బృందం రుక్మిణీ కల్యాణోత్సవం నిర్వహించారు.

ఆలయ అభిముఖంగా రాత్రి ప్రత్యేక ఏర్పాటు చేసిన వేదికపై పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలతో దివ్యమనోహరంగా అలంకరించిన స్వామివారిఅమ్మవార్లను అధిష్టింపజేశారు. ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు, భట్టర్ సురేంద్రచార్యులు బృందం ఆధ్వర్యంలో వేద మంత్రాలు, ఆస్థాన విద్వాంసుల మంగళవాయిద్యాలతో కల్యాణ తంతు వైభవంగా కొనసాగింది.

ఓపెన్ స్కూల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కనగల్, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): ఓపెన్‌స్కూల్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సుమలత అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఓపెన్ స్కూల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. మధ్యలో బడిమానేసిన వారు ఓపెన్ స్కూల్ ప్రవేశాల ద్వారా పదో తరగతితో పాటు, ఇంటర్ కోర్సులను పూర్తి చేయవచ్చని తెలిపారు. ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కనగల్ హైస్కూల్ హెచ్ఎం సృజనాకుమారి, టీచర్లు పాల్గొన్నారు.

కాసనగోడులో ఉచిత కంటి వైద్యశిబిరం రేపు

కేతేపల్లి, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): కేతేపల్లి మండలంలోని కాసనగోడు గ్రామంలో ఈ నెల 19వ తేదీన ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నకిరేకల్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్ తెలిపారు. కాసనగోడు, బొప్పారం గ్రామాల ప్రజలు ఈ వైద్య శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకోవడానికి వీలుగా వైద్య శిబిరాన్ని కాసనగోడులో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ వైద్య శిబిరంలో సూర్యాపేట వైద్య బృందం వైద్య సేవలు అందిస్తుందని చెప్పారు.

అమరుల త్యాగ ఫలితమే స్వరాష్ట్రం

(ఆంధ్రజ్యోతి-న్యూస్ నెట్‌వర్క్): వీర తెలంగాణ సాయుధ పోరాట అమరుల త్యాగ ఫలితమే స్వరాష్ట్ర సాధనకు స్ఫూర్తి అని, అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలని పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు అన్నారు. బుధవారం జిల్లా వ్యాప్తంగా ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఆయా శాఖల ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ జెండాలను ఆవిష్కరించారు. నల్లగొండ మునిసిపల్ కార్యాలయంలో కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రాములు, రెవెన్యూ అధికారి శివరామిరెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

● నార్కట్‌పల్లిలో నాయబ్ తహసీల్దార్ మహ్మద్ అజీముల్లా షరీఫ్, ఎంపీడీవో కె.ఉమేశ్‌చారి, ఎస్‌ఐ క్రాంతికుమార్, పీఆర్‌డీఈఈ మహేష్, ఏవో గౌతమ్ పాల్గొన్నారు.



నకిరేకల్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వీరేశం

● తిప్పర్తిలో తహసీల్దార్ రాచకొండ రామకృష్ణ, ఎస్‌ఐ వి.శంకర్, ఎంపీడీఓ సుధాకర్, ఆర్‌ఐ ద్రోణా అర్జున్, ఏపీఎం హరి పాల్గొన్నారు.

● నాంపల్లిలో తహసీల్దార్ దేవిసింగ్, డిప్యూటీ తహసీల్దార్ వెంకటయ్య, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

● కేతేపల్లి తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో బి.శ్రీనివాసరావులు, డీటీ ఎంఏ.సత్తార్, ఏవో బి.పురుషోత్తం, ఎంపీవో నాగలక్ష్మి పాల్గొన్నారు.

● చిట్యాలలో మునిసిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్, ఎంపీడీవో జయలక్ష్మి, తహసీల్దార్ కృష్ణనాయక్ పాల్గొన్నారు.

● చండూరు ఆర్డీవో కార్యాలయం వద్ద ఆర్డీవో శ్రీదేవి జాతీయ జెండా ఎగురవేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. తహసీల్దార్ చంద్రశేఖర్, ఎస్సై వెంకన్న, రెవెన్యూ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కట్టంగూరులో తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీవో పెరుమాళ్ల జ్ఞానప్రకాష్‌రావు, ఎస్‌ఐ మునుగోటి రవీందర్, వైద్యాధికారి శ్వేత, పంచాయతీ కార్యదర్శి అశోక్ జెండా ఎగురవేశారు.

● నకిరేకల్‌లోని పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, మండల పరిషత్, ఐసీడీఎస్ కార్యాలయాల్లో ఎమ్మెల్యే వేముల వీరేశం జాతీయ జెండాను ఆవిష్కరించారు. మునిసిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ చెవుగోని రజిత, మెయిన్ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దైద రవీందర్ జాతీయ జెండా ఎగురవేశారు.



నల్లగొండ మునిసిపల్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్

●కనగల్‌లో తహసీల్దార్ పద్మ, ఎంపీడీవో సుమలత, ఎంఈవో పద్మ, ఏవో అమరేందర్‌గౌడ్, ఎస్‌ఐ రాజీవ్‌రెడ్డి, డాక్టర్ రామకృష్ణ, ఏపీఎం మైశేశ్వర్‌రావ్ పాల్గొన్నారు.

● మునుగోడులో తహసీల్దార్ నేలపట్ల నరేష్, ఎంపీడీవో యుగంధర్‌రెడ్డి, ఎస్‌ఐ ఇరుగు రవి, సీడీపీవో లావణ్యకుమారి, ఏడీఏ వేణుగోపాల్, గ్రామపంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

● శాలిగౌరారంలో తహసీల్దార్ జమీరుద్దీన్, ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి, ఎస్‌ఐ సైదులు, మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి, సింగల్‌విండో చైర్మన్ తాళ్లూరు మురళి, ఏవో సౌమ్య శృతి ఉన్నారు.

దేశ అభివృద్ధికి ప్రధాని మోదీ ఎనలేని కృషి

● డ్వాబ్ ప్రధాన కార్యదర్శి పానుగోటి చొక్కారావు



సమావేశంలో మాట్లాడుతున్న పానుగోటి చొక్కారావు

నల్లగొండ, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): దేశ అభివృద్ధికి ప్రధానమంత్రి మోదీ ఎనలేని కృషి చేస్తున్నారని డ్వాబ్ ప్రధాన కార్యదర్శి, ఏఐసీబీ ఉపాధ్యక్షుడు పానుగోటి చొక్కారావు, సీనియర్ జర్నలిస్టు బి.జగన్ మోహన్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని సురదాస్ భవన్‌లో బుధవారం ప్రధాని మోదీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుజరాత్ సీఎంగా అనేక సంవత్సరాలు పనిచేసిన మోదీ దేశ ప్రధానిగా భారతదేశాన్ని ప్రపంచపటంలోనే అగ్రభాగంలో నిలిపారన్నారు. ఈ కార్యక్రమంలో డి.లింగారెడ్డి, పి.దామోదర్‌రావు, బుచ్చిరెడ్డి, రవీందర్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలు



నార్కట్‌పల్లి: మంత్రి శ్రీధర్‌బాబుకు స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ నేతలు

నార్కట్‌పల్లి, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల హామీ మేరకు బీసీ రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలకు వెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నామని ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. సూర్యాపేట జిల్లాలో బుధవారం జరిగిన ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొని తిరిగి హైదరాబాద్‌కు వెళ్తూ మార్గమధ్యలో నార్కట్‌పల్లిలో ఓ హోటల్ వద్ద ఆయన కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కోసం అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు దూదిమెట్ల సత్తయ్య, పాశం శ్రీనివాస్‌రెడ్డి, జెరిపోతుల భరత్, సత్తి, సమద్, బిక్షమయ్య, ఉదయ్, సంపత్ పాల్గొన్నారు.

పేర్లు తప్పులు లేకుండా సవరించాలి



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో శ్రీదేవి

మర్రిగూడ, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): ఓటర్ల జాబితాలో ఓటర్ల పేర్లు తప్పులు లేకుండా సవరణ చేయాలని చండూరు ఆర్డీవో శ్రీదేవి అన్నారు. మర్రిగూడ రెవెన్యూ కార్యాలయంలో బుధవారం వివిధ ప్రభుత్వ అధికారులతో నిర్వహించిన సమావేశం లో ఆమె మాట్లాడారు. ఓటరు జాబితా తప్పులు లేకుండా తయారు చేసేందుకు త్వరలో ఇంటింటి సర్వే నిర్వహించాలని సూచించారు. అనంతరం మండలంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. రెవెన్యూ సదస్సుల్లో రైతులు పెట్టుకున్న అర్జీలను పరిశీలించారు. భూభారతి కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ సదస్సుల్లో రైతులు చేసుకున్న దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలు దరఖాస్తులను పరిశీలించి సత్వరగా సమస్యలు పరిష్కరించాలని ఆమె సూచించారు. ఆయా సమావేశాల్లో ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి వేణుగోపాలచారి, ఎంపీడీవో మున్నయ్య, తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్, డీటీ నిర్మలదేవి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌నాయక్, మిషన్ భగీరథ ఏఈ వెంకటేశ్వర్లు, ఎంఈవో శ్రీనివాస్, ఎంపీవో రవికుమార్, ఏపీవో జైరావు, పాండురంగారెడ్డి ఉన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

మర్రిగూడ, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): చర్లగూడెం రిజర్వాయర్ నుంచి అనుమతి లేకుండా ఇసుక అక్రమంగా తరలిస్తే లక్ష రూపాయల జరిమానాతో పాటు శిక్ష పడుతుందని నాంపల్లి సీఐ దూది రాజు హెచ్చరించారు. మర్రిగూడ పోలీస్‌స్టేషన్ ఆవరణలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పగలు, రాత్రి వేళలో ట్రాక్టర్లతో ఆటోల మీద ఇసుక తరలిస్తున్న వారితో సమావేశం ఏర్పాటు చేశారు. ఇసుక తరలించేందుకు తప్పనిసరిగా రెవెన్యూ, పోలీస్ అధికారులతో అనుమతి తీసుకోవాలని సూచించారు. ఎవరైనా అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే వారిని పట్టుకుని వాహనాలను సీజ్ చేసి జరిమానా విధిస్తామని ఆయన హెచ్చరించారు.

ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి

కామినేని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాబాసాహెబ్

రామగిరి సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): ఆరోగ్యంపై ప్రతీ ఒక్కరూ జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండాలని కామినేని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాబాసాహెబ్ అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన స్వస్థనారి, స్వశక్త కుటుంబ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణ పరిధిలోని మర్రిగూడలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. దేశంలో ప్రజలందరూ ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండేందుకు ప్రధాని ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గర్భిణులు, చిన్నారులు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ లూథర్, సూపరింటెండెంట్ కల్నల్ డాక్టర్ వీవీ రామమోహన్, వైద్య కళాశాల డాక్టర్లు మారుతిశర్మ, రత్నబాలరాజు, అశోక్, మౌనిక, దేవకుమారి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఎదుగుదలకు బ్యాంకుల తోడ్పాటు

శాలిగౌరారం, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): బ్యాంకులు ప్రజలు ఆర్థికంగా ఎదుగడానికి ముఖ్యపాత్ర పోషిస్తాయని ఫైనాన్సియల్ ఇంక్లూషన్, ఎస్‌బీఐ మేనేజర్ లింగారెడ్డి అన్నారు. మండలంలోని గురజాల గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. పొదుపు ఖాతాదారులు తమ ఖాతాలకు ఈకేవైసీ తప్పక నమోదు చేసుకోవాలని సూచించారు. ఖాతాదారులందరూ అక్షరాస్యత పరిజ్ఞానం కలిగి ఉండి, బ్యాంకు పథకాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ మేనేజర్ గంగుల వెంకటరవి, నరేష్, వేణుగోపాల్‌రెడ్డి, వెంకన్న, నగేష్, శ్రీనివాస్, సైదులు, శైలజ పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు బతుకమ్మ కానుక

(5వ పేజీ తరువాయి)

మాత్రం ఒక్క చీర మాత్రమే ఇవ్వనున్నట్టు సమాచారం. నాణ్యత విషయంలో ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంది. చీరలను ఇప్పటికే జిల్లాలకు చేర వేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. నల్లగొండ జిల్లాకు 1.50లక్ష చీరలు చేరాయి. సూర్యాపేట, యాదాద్రి జిల్లాలకు సుమారు 2లక్షల చీరలు చేరవేసినట్లు సమాచారం. మిగతా చీరలన్నీ రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో చేరనున్నాయి. రెండు నుంచి మూడు విడతల్లో చీరలను చేర వేసేందుకు ఏర్పాట్లు చేసిన అధికారులు గోదాములలో నిల్వ చేసిన అనంతరం వాటిని మండల కేంద్రాల్లోని స్టాక్ పాయింట్‌లకు తరలిస్తారు. మండలాల్లో కూడా చీరలను నిల్వ చేసే పాయింట్లను అధికారులు ఇప్పటికే గుర్తించారు. అనంతరం గ్రామాలు పట్టణాల్లో ఎస్‌హెచ్‌జీ గ్రూపు సభ్యులకు పంపిణీచేస్తారు.

మార్గదర్శకాల విడుదలకు సన్నాహాలు

జిల్లాల వారీగా ఇప్పటికే నియోజకవర్గాల వారీగా ఎన్ని మహిళా సంఘాలు ఉన్నాయి? వాటిలో ఎంత మంది సభ్యులు ఉన్నారనే దానిపై అధికారులు లెక్కలు తీశారు. ఇక నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఏటా అన్ని ఒకే రంగుతో డ్రెస్ కోడ్‌లో భాగంగా మహిళా సంఘాల సభ్యులకు చీరలు అందించనుంది. అదేవిధంగా మెప్మా సభ్యులకు కూడా ఎస్‌హెచ్‌జీ గ్రూపు సభ్యులతో పాటు చీరులు ఇవ్వనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాల విడుదలకు సన్నాహాలు చేస్తోంది. అయితే బతుకమ్మ, దసరాకు ఈ ఏడాది నుంచే రెండు చీరలు ఇవ్వాలా? లేదా ఒక్క చీర ఇచ్చి ఇప్పుడిచ్చి, వచ్చే ఏడాది నుంచి రెండు చీరలు పంపిణీ చేయాలా? అని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ఆరున్నర మీటర్లతో పాటు తొమ్మిది మీటర్ల చీరలను కూడా ప్రభుత్వం డిజైన్ చేయించింది. ఒక్కో చీర సుమారు రూ.800 విలువ చేస్తుందని వినికిడి.

అంగన్‌వాడీల అభ్యున్నతికి పక్కా భవనాలు

● ఎమ్మెల్యే వేముల వీరేశం



చిట్యాల మండలం చిన్నకాపర్తిలో శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల రూరల్, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల అభ్యున్నతికి ప్రభుత్వం పక్కా భవనాలను నిర్మిస్తుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలం సుంకెనపల్లిలో రూ.12లక్షలతో నిర్మించనున్న అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులు, రూ.5లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన, ఏపూర్‌లో దాస్ ఫౌండేషన్ సౌజన్యంతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం భవనాన్ని ప్రారంభించారు. చిన్నకాపర్తిలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఆరోగ్య ఉపకేంద్రం భవనం, రూ.12లక్షలతో నిర్మించనున్న అంగన్‌వాడీ కేంద్రం భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చిట్యాల: చిట్యాల పట్టణంలోని కనకదుర్గ ఆలయంలో 22 నుంచి నిర్వహించే అమ్మవారి నవరాత్రోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని ఎమ్మెల్యే వీరేశం అన్నారు. ఉత్సవాల పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. కార్యక్రమంలో ఆలయకమిటీ చైర్మన్ మారగోని ఆంజనేయులు, అర్చకుడు దౌలాతాబాద్ వాసుదేవశర్మ, డైరెక్టర్లు వెంకటేశం, విమలకృష్ణమూర్తి, లింగస్వామి పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లు: ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలాంటివని ఎమ్మెల్యే వీరేశం అన్నారు. నార్కట్‌పల్లి మండలంలోని చిప్పలపల్లిలో రూ.20లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న గ్రామ పంచాయతీ కార్యాలయం భవనానికి శంకుస్థాపన చేశారు. రూ.40లక్షలతో నార్కట్‌పల్లి పట్టణంలోని పలువార్డుల్లో వేసిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బత్తుల ఊశయ్య, నాయకులు ఐతరాజు యాదయ్య, బండ సాగర్‌రెడ్డి, వడ్డే భూపాల్‌రెడ్డి, దూదిమెట్ల సత్తయ్య, పాశం శ్రీనివాస్‌రెడ్డి, పుల్లెంల అచ్చాలు, వెంకన్న, కొండయ్య, భరత్, బిక్షపతి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరిక

కట్టంగూరు: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల అభివృద్ధికి ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే వీరేశం అన్నారు. మండలంలోని ఇస్మాయిల్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మాజీ జడ్పీటీసీ మాద యాదగిరి, మాజీ సర్పంచ్ పులిగిల్ల అంజయ్య ఆధ్వర్యంలో నకిరేకల్ లోని క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో అలుగుబెల్లి శేఖర్‌రెడ్డి, నాయకులు సంపత్‌రెడ్డి, నర్సింహ, జహంగీర్, శంకర్ ఉన్నారు.

వైభవంగా విశ్వకర్మ జయంతి

నాంపల్లి, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో బుధవారం విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు నిర్వాహకులు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు రాగిపని మురళీధరచారి, శంకరచారి, ప్రవీణ్‌చారి, కిరణ్, సుదర్శనచారి తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి: నార్కట్‌పల్లిలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకుడు ఉత్తరాపల్లి అనంతాచార్యుల అర్చకత్వంలో ఆలయంలోని వీరబ్రహ్మేంద్రస్వామి మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ పెండోట సోమయ్య, ఏఎస్‌ఐ యాదగిరి, గడగోజు సత్యనారాయణ, గడ్డం సత్తయ్య, ఉపేందర్ పాల్గొన్నారు.

దేశ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మోదీ

● ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు



బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి

నల్లగొండ, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): దేశ అభివృద్ధి కోసం 18 గంటలు కష్టపడుతున్న, నిరంతర శ్రామికుడు, దేశానికి నేను చౌకీదారు అని గర్వంగా ప్రకటించిన యోగి ప్రధాని నరేంద్ర మోదీ అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుకలను బుధవారం ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ తన జీవితం భరతమాత సేవకు అంకితం చేసిన కారణ జన్ముడు ప్రధాని నరేంద్ర మోదీ అని కొనియాడారు. తిప్పర్తిలో పార్టీ రాష్ట్ర నాయకుడు పిల్లి రామరాజుయాదవ్, నమో ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. పలు ఆలయాల్లో ఆయన పేరుపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పకీరు మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు పోతేపాక లింగస్వామి, మండల వెంకన్న, బీజేవైఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి, బీజేపీ పట్టణ అధ్యక్షుడు మిర్యాల వెంకటేశం, గడ్డం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీల ఆధ్వర్యంలో 'తెలంగాణ' వేడుకలు

(ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్)



బీజేపీ కార్యాలయంలో జెండావిష్కరణ చేస్తున్న బీజేపీ నాయకులు

వివిధ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉత్సవాలను నిర్వహించారు. బుధవారం సెప్టెంబరు 17ను జాతీయ సమైక్యత, తెలంగాణ విమోచన, తెలంగాణ రాష్ట్ర విలీన దినోత్సవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పార్టీ నాయకులు పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరాచక పాలనను కొనసాగిస్తున్న నిజాం రజాకార్లపై జరిగిన పోరాటంలో ప్రజల పక్షాన నిలిచింది కమ్యూనిస్టులని పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ సాయుధ పోరాటవీరులకు నివాళులర్పించారు.

జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, రాష్ట్ర నాయకుడు కంచర్ల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి జాతీయజెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మాదగోని శ్రీనివాస్‌గౌడ్, వీరెల్లి చంద్రశేఖర్, నూకల వెంకటనారాయణరెడ్డి, పిల్లి రామరాజు, పోతెపాక లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర విలీన దినోత్సవాన్ని ఆ పార్టీ పార్లమెంట్ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి తుమ్మల మధుసూదన్‌రెడ్డితో కలిసి జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి ఎల్‌వీ యాదవ్, నాయకులు కూరెళ్ల విజయ్‌కుమార్, ఆకునూరి సత్యనారాయణ, యంకెఐ. సిద్దిక్, గుండు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లి మండలకేంద్రం బీజేపీ నాయకులు జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ మండల అధ్యక్షుడు పిట్టల వెంకట్, నాయకులు ఎ.అనితాగౌడ్, కె.వెంకటేశ్వర్లు, ఎస్.విజయలక్ష్మి, టీఎన్.చారి, పద్మ, రోశయ్య, ఎన్.సంధ్య, టి.శైలజ, కె.రాము పాల్గొన్నారు.

చిట్యాలలో బీజేపీ అధ్యక్షుడు గుండాల నరేష్‌గౌడ్ జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో నకిరేకంటి మొగులయ్య, మైల నర్సింహ, పాల్వాయి భాస్కర్‌రావు, మాస శ్రీనివాస్, కన్నెబోయిన మహలింగం, వెంకన్న, శ్రీను పాల్గొన్నారు.

మునుగోడులో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ పార్టీ అధ్యక్షుడు పెంబళ్ల జానయ్యయాదవ్ జెండావిష్కరణ చేశారు.

నార్కట్‌పల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్, నాయకులు పాల్వాయి భాస్కర్‌రావు, కొర్వి శంకర్, మునుకుంట్ల గణేశ్, మల్లెబోయిన రమేష్, నోముల నాగరాజు, బిల్లకంటి శ్రీకాంత్, రామలింగం పాల్గొన్నారు.

చిట్యాల మండలం గుండ్రాంపల్లిలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు బొడిగె సైదులు జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. అరాచక పాలనను కొనసాగిస్తున్న నిజాం రజాకార్లపై జరిగిన పోరాటంలో ప్రజల పక్షాన నిలిచింది కమ్యూనిస్టులేనని అన్నారు. కార్యక్రమంలో జిల్లా సత్యం, అంజయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.



బీఆర్ఎస్ కార్యాలయంలో జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్, నాయకులు




టీడీపీ కార్యాలయంలో జెండావిష్కరణ చేస్తున్న నాయకులు

ప్రజా సంక్షేమమే 'ప్రజాపాలన' ధ్యేయం

(5వ పేజీ తరువాయి)

ప్రభుత్వరంగ సంస్థల్లో ఉద్యోగాల కల్పన కోసం జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించామన్నారు. మహిళలందరికీ మహాలక్ష్మి పథకం కింద ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం కల్పించామన్నారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచామని, మహాలక్ష్మి పథకం కింద రూ.500కే గ్యాస్ సిలిండర్లను సరఫరా చేస్తున్నామన్నారు. పేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఉండేలా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించామని, లబ్ధిదారులు గృహ ప్రవేశాలు కూడా చేసుకుంటున్నారన్నారు. గృహజ్యోతి పథకం కింద నెలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో 2,33,281 మంది రైతులకు రూ.2044.83కోట్ల రుణమాఫీ చేశామన్నారు. ప్రజా గాయకుడు గద్దర్ పేరుతో అవార్డులు, అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ'ను రాష్ట్ర గీతంగా ప్రకటించామన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నామని, మహిళలకే పూర్తి అధికారం ఇస్తూ అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ఎస్‌ఎల్‌బీసీలో 1.2ఎకరాల్లో రూ.5కోట్లతో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేశామన్నారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు భూమిని కేటాయించామని, నల్లగొండలో పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ నిర్మాణ పనులు పూర్తిచేస్తామన్నారు. బ్రాహ్మణ వెల్లంల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పంప్‌హౌస్, రిజర్వాయర్ పనులు పూర్తిచేసి ప్రారంభించుకున్నామన్నారు. ఏఎమ్మార్పీ కాల్వల లైనింగ్ ప్రభుత్వం రూ.442కోట్లు మంజూరు చేసిందన్నారు. ఐదెకరాల్లో రూ.20కోట్లతో నర్సింగ్ కళాశాల, పట్టణంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను నిర్మిస్తున్నామన్నారు. ఎంజీయూలో రూ.5కోట్లతో న్యాయవిద్య కళాశాల, రూ.6 కోట్లతో బీఫార్మసీ విద్యను అందుబాటులోకి వచ్చేలా కృషి చేశామన్నారు. రూ.596 కోట్ల వ్యయంతో నల్లగొండ బైపాస్ రోడ్‌ను నిర్మించేందుకు పనులు ప్రారంభించామన్నారు. పట్టణంలోని సెయింట్ అల్ఫాన్స్ పాఠశాల వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణ పనులను ఇటీవలే ప్రారంభించామన్నారు. రాష్ట్ర భవిష్యత్‌కు సూపర్ గేమ్ ఛేంజర్ అయిన ఆర్‌ఆర్‌ఆర్ నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయన్నారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని ఎనిమిది లేన్లుగా విస్తరిస్తామన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నేనావత్ బాలునాయక్, వేముల వీరేశం, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్ర పవార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ హఫీజ్‌ఖాన్, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
నల్లగొండ
గరిష్ఠం 30.5
కనిష్ఠం 23.4
***



గురువారం 18 సెప్టెంబరు 2025

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	588 (306.1010)	1,38,805	1,79,861
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	643.60 (4.09)	3,523.24	2,625.97
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	171.815 (40.9594)	1,27,040	1,11,448

చికెన్ ధరలు | లైవ్ : రూ.140 | డ్రెస్ : రూ.220 | స్కిన్‌లెస్ : రూ.240

అట్టహాసంగా 'ప్రజాపాలన' దినోత్సవం

ప్రజా సంక్షేమమే ప్రజాపాలన ధ్యేయం



జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



- ప్రత్యేక రాష్ట్ర సాధన ఘనత అమరులదే
- సాయుధ పోరాటంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాది కీలక పాత్ర
- రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే ధ్యేయంగా 'ప్రజాపాలన' ప్రభుత్వం పనిచేస్తోందని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. తెలంగాణ 'ప్రజాపాలన' దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు.

వెట్టి నుంచి తెలంగాణ మట్టికి, ఈ ప్రాంతానికి విముక్తి కలిగిన సెప్టెంబర్ 17ను పురస్కరించుకొని ప్రభుత్వం తెలంగాణ 'ప్రజా పాలన' దినోత్సవం నిర్వహిస్తోందన్నారు. తెలంగాణ సాధనకు ఎంతో మంది అమరులయ్యారని, ఈ ఉద్యమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా కీలక పాత్ర పోషించిందన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి సెప్టెంబరు 17న విముక్తి కల్పించారన్నారు. అమరుల త్యాగం వెలకట్టలేనిదన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వచ్చాక కోఠి మహిళా విశ్వ విద్యాలయానికి సాయుధ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ పేరు పెట్టామన్నారు. అలాగే హ్యాండ్ లూమ్ టెక్నాలజీ సంస్థకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టి సముచిత గౌరవం కల్పించామన్నారు.

ప్రజారంజక పాలన

రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ప్రజారంజక పాలన సాగిస్తోందన్నారు. అందులో భాగంగా ప్రభుత్వ.

మిగతా 8వ పేజీలో...

మహిళా సంఘాలకు బతుకమ్మ కానుక



- చీరలను పంపిణీ చేయనున్న ప్రభుత్వం
- ఉమ్మడి జిల్లాలో 6.38లక్షల మంది మహిళా సభ్యులు
- గ్రామాలు, పట్టణాల వారీగా పంపిణీకి ఏర్పాట్లు
- ఇందిరా మహిళా శక్తి పథకం కింద చీరలు

నల్లగొండ, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): బతుకమ్మ పండుగ నేపథ్యంలో మహిళా సంఘాలకు బతుకమ్మ కానుకగా చీరలను పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఉమ్మడి జిల్లా అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. బతుకమ్మ పండుగ ఈనెల 21న ప్రారంభమై 30వ తేదీతో ముగియనుంది. తొమ్మిది రోజుల మహిళలు బతుకమ్మను గౌరీదేవిగా ఆరాధిస్తూ వేడుకలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) సభ్యులకు ప్రభుత్వం చీరలు పంపిణీ చేయనుంది.

గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయంలో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని 18 ఏళ్లు నిండిన యువతులు మొదలు తెల్లరేషన్‌కార్డు ఉన్న మహిళలందరికీ బతుకమ్మ చీరలను పంపిణీ చేసింది. రేషన్ దుకాణాల ద్వారా వీటిని మహిళలకు అందజేసింది. అయితే ఆ చీరలు నాణ్యంగా లేవని మహిళలు వాటిని ధరించేందుకు తిరస్కరించారు. దీంతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బతుకమ్మ పండుగకు నాణ్యమైన చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించింది. అయితే వీటిని మహిళా సంఘాల సభ్యులకు మాత్రమే పంపిణీచేయనుంది. ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాది బతుకమ్మ పండుగకు చీరల పంపిణీని నిలిపివేసింది. అయితే మహిళల నుంచి వ్యతిరేకత వస్తుందనే భావనతో ఈ ఏడాది బతుకమ్మ చీరలను పంపిణీ చేయాలని నిర్ణయించింది.

6,38,744మంది ఎస్‌హెచ్‌జీ సభ్యులు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 61,527 మహిళా సంఘాలు ఉండగా, అందులో 6,38,744 మంది సభ్యులు ఉన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరలు పంపిణీ చేయడం ద్వారా చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించినట్టు అవుతుందనే భావనతో ప్రభుత్వం ఈ పథకం కొనసాగింపునకు నిర్ణయించింది. రేవంత్ అన్న కానుక పేరుతో చేనేత చీరలను ఇందిరా మహిళా శక్తి పథకం కింద పొదుపు సంఘాల మహిళలకు అందించనున్నారు. మహిళా సంఘాల సభ్యులకు మాత్రమే డ్రెస్ కోడ్‌లో భాగంగా వారికి వీటిని పంపిణీ చేయనున్నారు. బతుకమ్మతో పాటు దసరా పండుగ సందర్భంగా రెండు చీరలు ఇవ్వాలని భావించినా, ఈసారి

మిగతా 8వ పేజీలో...

చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ

సీపీఎం సీనియర్ నేత బృందాకారత్



జిల్లా కేంద్రంలో నిర్వహించిన సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభలో మాట్లాడుతున్న సీపీఎం కేంద్ర పొలిట్‌బ్యూరో మాజీ సభ్యురాలు బృందాకారత్

6

ఫలితాలు పెంచడంపై దృష్టిపెట్టాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ టౌన్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): కేజీబీవీ, ఇంటర్మీడియట్ కళాశాలల్లో ఫలితాలను పెంచడంపై దృష్టి సారించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడారు. గడిచిన మూడేళ్లలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో ప్రవేశాలు తక్కువగా ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ కళాశాలల్లో లెక్చరర్ల కొరతను తీర్చడమే గాక, అన్ని సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. కళాశాలల్లో అడ్మిషన్లు పెరిగేలా ప్రిన్సిపాళ్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అలాగే కొన్ని కళాశాలల్లో ఫలితాలు తక్కువగా ఉన్నాయని, వీటిపై దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని అన్ని ఇంటర్ కళాశాలల్లో నూరు శాతం పేస్ రికగ్నేషన్ విధానం అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. యూడైస్ పూర్తిస్థాయిలో చేయాలని, అన్ని వివరాలు ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలన్నారు. ప్రభుత్వ పరిధిలో ఉన్న 97 మోడల్ స్కూల్స్, కేజీబీవీ, ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్ ప్రిన్సిపాళ్లతో సమీక్ష నిర్వహించారు. విద్యార్థులను సొంత పిల్లల్లా భావించి విద్యను అందించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల హాజరు శాతం పెంపొందించే చర్యలు చేపట్టాలన్నారు. తాను తనిఖీల సమయంలో కొన్ని పాఠశాలల్లో అభ్యసన సామర్థ్యాలు లోపించినట్టు గుర్తించానన్నారు. వీటిని అధిగమించాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి దస్రు నాయక్, డీఈవో భిక్షపతి, ఆర్సీవో స్వప్న, బలరాం, పాల్గొన్నారు.



దోమలపల్లిలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

లబ్ధిదారులను ఎంపిక చేయాలి

నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు లబ్ధిదారులను ఎంపిక చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. బుధవారం నల్లగొండ మండలం దోమలపల్లిలో నిర్మాణంలో ఉన్న ఇళ్లను ఆమె తనిఖీ చేశారు. గ్రామానికి 70 ఇళ్లు మంజూరుకాగా, 56 వివిధ దశల్లో ఉన్నాయని గృహనిర్మాణశాఖ పీడీ రాజ్‌కుమార్, ఈఈ గిరిధర్ కలెక్టర్‌కు వివరించారు. ఈ 56 ఇళ్లకు లబ్ధిదారులను ఎంపిక చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆమె వెంట ఆర్డీవో వై.అశోకొరెడ్డి, తహసీల్దార్ పరుశురాం ఉన్నారు.

కలెక్టరేట్‌లో జాతీయపతాకావిష్కరణ

ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో శ్రీనివాసరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఇన్‌చార్జి డీఆర్‌వో వై.అశోకొరెడ్డి, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతీలాల్, పలువురు జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, జడ్పీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమాజ నిర్మాణకర్తలు విశ్వకర్మలు

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



యజ్ఞ మహోత్సవంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్లగొండ టౌన్/ రామగిరి, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): సృజనాత్మక శక్తితో నూతన ఆవిష్కరణలు చేసే సమాజ నిర్మాణకర్తలు విశ్వకర్మలు అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విశ్వకర్మ యజ్ఞమహోత్సవంలో ఆయన మాట్లాడారు. విశ్వకర్మ జన్మదినం సందర్భంగా సమాజ హితం కోరుతూ నిర్వహిస్తున్న యజ్ఞ మహోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. విశ్వకర్మ కార్పొరేషన్ కోసం క్యాబినెట్ మంత్రిగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంచి విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని, అందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విశ్వకర్మ కుటుంబాలకు చెందిన వైద్య. ఫార్మా, ఇంజనీరింగ్ విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులకు బాసటగా ఉంటానన్నారు. కార్యక్రమంలో యజ్ఞ కమిటీ నిర్వహణ అధ్యక్షులు కూరెళ్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కాసోజు శంకరాచారి, గౌరవ అధ్యక్షుడు కాసోజు విశ్వనాథం, కోశాధికారి రాగిపని విష్ణుమూర్తి, నాయకులు కూరెళ్ల రమణాచారి, రాచకొండ గిరి, కొల్లోజు సత్యనారాయణచారి, బీసీ సంక్షేమసంఘ జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు, రిటైర్డ్ ఐఏఎస్ సొల్లేటి ప్రభాకర్, నామోజు లింగా చారి, కన్నెగంటి సత్యనారాయణచారి ఉన్నారు.

పోరాటాల గడ్డ నల్లగొండ జిల్లా



విలేకరులతో మాట్లాడుతున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నర్సింహులు

నల్లగొండ, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా పోరాటాల గడ్డ అని ఈ గడ్డపై భూమి కోసం భుక్తి కోసం సాయుధ పోరాటం జరిగిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నర్సింహులు అన్నారు. బుధవారం పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రక్షిత కౌలుదారు విధానం క్రమబద్ధీకరణ జరిగాక సాయుధ పోరాటం ఆగిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ సీఎంగా నారా చంద్రబాబునాయుడు వినోభాబావే చేసిన అనేక మంచి కార్యక్రమాలను రాబోయే తరాలకు అందజేయడం కోసం కాంస్య విగ్రహాలను ఏర్పాటు చేయించారన్నారు. రూ.2.5కోట్లతో టూరిజం కేంద్రాన్ని కూడా ప్రారంభించారన్నారు. సమావేశంలో నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్‌రెడ్డి, నాయకులు తుమ్మల మధుసూదన్ రెడ్డి, మువ్వ అరుణ్‌కుమార్, ఎల్వీ యాదవ్, వస్కుల కృష్ణయ్య, నాతాల రాంరెడ్డి, ఓరుగంటి ప్రభాకర్, మండవ వెంకటేశ్వర్లు, ముత్తినేని సైదీశ్వర్‌రావు, బయ్య నారాయణ, కూరేళ్ల విజయ్‌కుమార్, ఆకునూరు సత్యనారాయణ, గుండు వెంకటేశ్వర్లు, తేలన్న రవి తదితరులు ఉన్నారు.

పకడ్బందీగా యూరియా పంపిణీ



మహిళా రైతులతో మాట్లాడుతున్న జేడీఏ శ్రవణ్‌కుమార్

తిరుమలగిరి(సాగర్), సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): రైతులకు యూరియాను పకడ్బందీగా పంపిణీకి అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్ అన్నారు. బుధవారం ఆయన యూరియా పంపిణి చేస్తున్న రైతువేదిక, డొక్కలబాయితండాలోని ఏఆర్‌ఎస్‌కే కేంద్రాల వద్ద పంపిణి తీరును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాకు యూరియా సరిపడా వస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రస్తుత పంట దశకు అనుగుణంగా ఇబ్బందులు కలుగకుండా యూరియా పంపిణీ కేంద్రాలను ఏర్పాటుచేసి అవి సాఫీగా కొనసాగిలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. యూరియా కోసం కేంద్రాల వద్దకు వచ్చే రైతులు తమవెంట ఆధార్‌కార్డుతో పాటు పట్టాదారు పాస్‌పుస్తకం తీసుకురావాలన్నారు. ఆయన వెంట హాలియా డివిజన్ ఏడీఏ సరిత, ఏవో గంట హర్షిత ఉన్నారు.

మరణాలను అరికట్టేందుకు కృషి చేయాలి



శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారి కేవీ కృష్ణవేణి

నల్లగొండ టౌన్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో మాతా, శిశు మరణాలను అరికట్టేందుకు ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త కృషి చేయాలని జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి కేవీ కృష్ణవేణి అన్నారు. నల్లగొండ ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణ్ బీ - పడాయి బీ కార్యక్రమంపై అంగన్‌వాడీ టీచర్లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం బుధవారంతో టీఎన్‌జీవోస్ భవన్‌లో ముగిసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లు తమ పరిధిలోని మహిళలపై ప్రత్యేక దృషి సారించాలన్నారు. సర్వేలో గర్భిణులకు త్వరగా రిజిస్ట్రేషన్ చేసి వారికి పౌష్టికాహారం అందించాలన్నారు. గర్భం దాల్చిన నాటి నుంచి ప్రసూతి అయి పిల్లలు స్కూలుకు వెళ్లేంత వరకూ వారికి నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. గర్భిణీగా ఉన్నప్పుడు వారి ఆరోగ్యం, పిల్లలు కలిగాక పిల్లల ఆరోగ్యం వారు వయస్సుకు తగిన బరువు, ఎత్తు పెరుగుతున్నారా లేదా ప్రత్యేకంగా గుర్తించాలన్నారు. చిన్నారులకు ఆహారంతోపాటు విద్యను కూడా అందించాలన్నారు. పిల్లలు అక్షరాలను గుర్తించేలా ప్రీస్కూల్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. చిన్నారులకు శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధికి ప్రీస్కూల్ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలన్నారు. వెనకబడిన పిల్లలపై ప్రత్యేకంగా శ్రద్ధ చూపించాలన్నారు. ప్రతీ బిడ్డ సమగ్రంగా ఎదగాలంటే టీచర్లుగా చేయాల్సిన కృషి ఎంతో అవసరమని వివరించారు. కార్యక్రమంలో సీడీపీవో నిర్మల తదితరులు పాల్గొన్నారు.

ఉద్యానకేంద్రంపై

ఉదాసీనత

- మూడేళ్లుగా నిధుల కొరత
- ఆశించిన ఫలితాలకు దూరంగా ఉద్యాన వన కేంద్రం

6

ఆశగా వెళ్లి.. నిరాశతో వెనుదిరిగి



6

తిరుమలగిరి(సాగర్)లోని మార్కెట్‌గోదాం వద్ద యూరియా కోసం బారులు తీరిన రైతులు

మహిళలకు రక్షణ కల్పించాలి



మాట్లాడుతున్న పీవోడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు అనసూయ

- పీవోడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు అనసూయ

నల్లగొండ టౌన్, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): మహిళలకు రక్షణ కల్పించాలని ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) రాష్ట్ర అధ్యక్షురాలు జి. అనసూయ అన్నారు. జిల్లాకేంద్రంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంఘం అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. సాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలైనా మహిళలపై వివక్ష, లైంగిక వేధింపులు, దాడులు, హింస, హత్య, అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయని అన్నారు. అందరికీ సమాన విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాలని, మహిళలపై హింస, దాడులు, హత్యలు, అత్యాచారాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో బలమైన పోరాటాలను నిర్మించడానికి రాజకీయ శిక్షణ మహిళలకు అవసరమని అందులో భాగంగానే అక్టోబరు 11, 12వ తేదీల్లో నల్లగొండ జిలా కేంద్రంలో రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. శిక్షణా తరగతులకు రాష్ట్ర నలుమూలల నుంచి 250 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్. సీత మాట్లాడుతూ దేశంలో ఆర్‌ఎస్‌ఎస్ నేతృత్వంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం సంస్కరణల పేరుతో సనాతన ధర్మాన్ని తిరిగి ప్రచారాలకు తీసుకొస్తుందన్నారు. అన్ని రకాలుగా మహిళలను అణచివేసిన సనాతన ధర్మం అత్యంత ప్రమాదకరమైందన్నారు. దోపిడీ వ్యవస్థ రద్దు కోసం, పితృస్వామ్య వ్యవస్థను కుల దోయడానికి ప్రగతిశీల మహిళా సంఘం మహిళల్లో రాజకీయ చైతన్యం తీసుకువస్తుందన్నారు. ఈ శిక్షణ తరగతులకు ప్రారంభ ఉపన్యాసంగా పి. సుధారాణి ప్రిన్సిపాల్, వక్తలుగా పీవోడబ్ల్యూ జాతీయ నాయకురాలు వి. సంధ్య, జి. ఝాన్సీ, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి. అనసూయ, అందే మంగ ప్రసంగిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర నాయకురాలు కంచర్ల నర్సక్క, సామ ఉపేంద్ర, బొంగరాల జోష్న, మాగి చైతన్య, కిన్నెర సువర్ణ, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

అడవిదేవులపల్లి, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): సత్యసాయిబాబా శత జయంతి సందర్భంగా శంకర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం మండలకేంద్రంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యసాయిబాబా ట్రస్ట్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన వంద మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ ఇన్‌చార్జి డివి.రెడ్డి, శ్రీధర్, కూరాకుల రవీంద్రనాద్, అల్లాని కోటయ్య, వైద్యులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

డిండి, సెప్టెంబరు17(ఆంధ్రజ్యోతి): ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ బాలకృష్ణ అన్నారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థులకు సైబర్ క్రైంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచిత ఫోన్‌కాల్స్‌తో పాటు సెల్‌ఫోన్లకు వచ్చే లింకులపై క్లిక్ చేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పాండురంగయ్య, కృష్ణయ్య, సంతోష్‌కుమార్, ఆంజనేయులు, ప్రేమనందం, హనుమంతు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి

● 'ప్రజాపాలన' దినోత్సవంలో అధికారులు

దేవరకొండ, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిబ్బంది బాధ్యతాయుతంగా పని చేయాలని పలువురు అధికారులు సూచించారు. ప్రజాపాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ సంస్థలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కార దిశగా పని చేసినప్పుడు నమ్మకం కలుగుతుందన్నారు. పలు కార్యాలయాల్లో స్వచ్ఛతాహి సేవ థీమ్‌తో స్వచ్ఛత ప్రతిజ్ఞ నిర్వహించారు.

● దేవరకొండలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్డీవో రమణారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజాపాలనలో ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.

నేరేడుగొమ్ము: తహసీల్దార్ కార్యాలయ ఆవరణంలో తహసీల్దార్ ఉమాదేవి జాతీయ జెండాను ఆవిష్కరించారు.



దేవరకొండ: ఆర్డీవో కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఆర్డీవో రమణారెడ్డి



నిడమనూరులో జెండా ఎగురవేస్తున్న మార్కెట్ చైర్మన్ సత్యం



సాగర్ సర్కిల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎస్ఈ మల్లిఖార్జున్‌రావు

● నిడమనూరులో అన్ని కార్యాలయాల ఎదుట జాతీయ జెండాలను ఎగురవేశారు. మున్సిఫ్ కోర్టులో న్యాయమూర్తి స్వప్న, తహసీల్దార్ కార్యాలయంలో జంగాల కృష్ణయ్య, ఎంపీడీవో బోనగిరి రమేష్, మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ అంకతి సత్యం, సింగిల్‌విండోలో గడ్డం గోవిందరెడ్డి, ఐబీలో డీఈ శివరాత్రి శ్రీనివాస్, ఎంఆర్సీలో ఎంఈవో వెంకన్న, ఎస్టీవోలో వెంకటరెడ్డి, సబ్ రిజిస్ట్రార్‌లో దేవానంద్, పంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శులు జెండాలు ఎగురవేశారు.

● హాలియా మునిసిపాలిటీ, అనుముల మండలంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రఘు, ఎంపీడీవో సుజాత, సీఐ సతీష్‌రెడ్డి, ఎస్ఐ సాయిప్రశాంత్, వ్యవసాయ మార్కెట్‌లో మార్కెట్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, మునిసిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

● వేములపల్లి: తహసీల్దార్ హేమలత, ఎంపీడీవో జితేందర్‌రెడ్డి, ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఎంపీవో లలిత జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఏవో కిశోర్‌నాయక్, వైద్యాధికారి సుచరిత, పీఏసీఎస్ చైర్మన్ జడ రాములు, రావు ఎల్లారెడ్డి, కాంతారెడ్డి, కృపయ్య, నితిన్ పాల్గొన్నారు.

● నాగార్జునసాగర్‌లో ప్రాజెక్టు సర్కిల్ కార్యాలయంలో ఎస్ఈ మల్లిఖార్జున్‌రావు, బీసీ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ రవికుమార్, డిగ్రీ, ఇంటర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ మాధవీలత, రాజశేఖర్‌తో పాటు పలు ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో జెండాను ఎగురవేశారు.

● కొండమల్లేపల్లిలో నిర్వహించిన కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, నాయకులు ఉట్కూరి వేమన్‌రెడ్డి, కాసర్ల వెంకటేశ్వర్లు, పెద్దిశెట్టి సుదాకర్, మౌలానా, మల్లేశ్‌యాదవ్, ఇన్‌చార్జి ఎంపీడీవో సుదీర్‌కుమార్, డాకునాయక్ తదితరులు పాల్గొన్నారు.

● చింతపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంపీడీవో సుజాత జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

● ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. దేవరకొండ మార్కెట్‌యార్డులో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని 306మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రజల ఆరోగ్యం కాపాడడం, పేదలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ చైర్ పర్సన్ నాయిని జమునమాధవరెడ్డి, నాయకులు మారేపాకల సురేష్‌గౌడ్, గోవిందు, యూనుస్, వెంకటేశ్వరరావు, వెంకటయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి కృషి

దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. దేవరకొండలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నిర్వహించిన విశ్వకర్మయజ్ఞంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం దేవరకొండ క్యాంపు కార్యాలయంలో ఆర్టీసీ ఆధ్వర్యంలో యాత్రదానం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ తల్లాడ రమేష్‌బాబు, అసిస్టెంట్ మేనేజర్ సైదులు యాదవ్ పాల్గొన్నారు. అనంతరం దేవరకొండ మహాలక్ష్మి వృద్ధ పురుషుల నూతన ఆశ్రమ కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వయో వృద్ధులకు అండగా ఉండి వారికి సహాయ, సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ కేంద్ర నిర్వాహకురాలు సంధ్యరెడ్డి, మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్ వెంకటయ్యగౌడ్, నాయకులు రహత్‌అలీ, ఎండి.యూనుస్, అరుణసురేష్‌గౌడ్, పున్న వెంకటేశ్వర్లు, కొర్ర రాంసింగ్, సైదులు పాల్గొన్నారు.

అధికారుల సూచనలు పాటించాలి

పెద్దవూర, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): రైతులు వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలు అందించే సూచనలు, సలహాలు పాటించి సాగు పనులు చేపట్టాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాజేంద్రనగర్ ప్రధానశాస్త్రవేత్త డాక్టర్ ఎండి.లతీఫ్‌పాషా అన్నారు. ప్రతీ గ్రామానికి నాణ్యమైన విత్తనం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని నాగార్జునసాగర్ క్యాసర్ పర్వేదుల, ఉట్లపల్లి గ్రామాల్లో వరి పంట సాగు చేస్తున్న పొలాలను ఆయన పరిశీలించారు. రైతులకు సలహాలు, సూచనలు అందించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి డి.దేవా, రైతులు రమావత్ మంగ్యా, పాల్తి కిషన్, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తిచేయాలి

దేవరకొండ, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులు వేగవంతంగా నిర్మించుకునేలా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉందని దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి అన్నారు. దేవరకొండ ఆర్డీవో కార్యాలయంలో బుధవారం డివిజన్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిపై గృహనిర్మాణశాఖ, ఎంపీడీవోలు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లులు చెల్లించాలని కోరారు. ఈ సమీక్షా సమావేశంలో దేవరకొండ మునిసిపల్ కమీషనర్ సుదర్శన్, ఎంపీడీవో డానియెల్, డివిజన్‌లోని అన్ని మండలాల ఎంపీడీవోలు పాల్గొన్నారు.

పేదలకు భూములు పంచింది కమ్యూనిస్టులే



సమావేశంలో మాట్లాడుతున్న వస్కుల మట్టయ్య

మిర్యాలగూడ, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంతో భూస్వాముల చెరనుంచి భూములను విడిపించి పేదలకు పంచింది కమ్యూనిస్టులేనని ఎంసీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వస్కుల మట్టయ్య అన్నారు. ఎంసీపీఐయూ ఆధ్వర్యంలో రామచంద్రగూడెం వై జంక్షన్‌లో భీంరెడ్డి నర్సింహారెడ్డి విగ్రహం ఎదుట బుధవారం సాయుధపోరాట వారోత్సవాల ముగింపు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలాది ఎకరాల భూములను ఆక్రమించుకున్న భూస్వాములు, దేశ్‌ముఖ్‌లు ప్రజల్ని పీడిస్తుంటే దున్నేవానికే భూమి నినాదంతో ప్రజల్ని పోరాటంలోకి కదిలించి గ్రామాలను విముక్తం చేసినది కమ్యూనిస్టు పార్టీయేనని అన్నారు. పోరాటంతో ఎలాంటి సంబంధం లేనివారు చరిత్రను వక్రీకరిస్తే కాలగర్భంలో కలిసిపోక తప్పదని అన్నారు. కార్యక్రమం లో పార్టీ జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, నాయకులు పోతుగంటి కాశీ, ధీరావత్ మోహన్‌నాయక్, మచ్చ సైదులు, రమేష్, రామాంజి జ్యోతి, ఏపూరి రవి, వీరయ్య, బాలయ్య కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

'సెప్టెంబరు 17 ముమ్మాటికీ విద్రోహమే'

మిర్యాలగూడ, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ రాజ్యచరిత్రలో సెప్టెంబరు 17 ముమ్మాటికీ విద్రోదినమేనని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర నాయకుడు బి.హరికృష్ణ అన్నారు. పట్టణంలోని ప్రైవేట్ కళాశాలలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ రాజ్యంపై చరిత్రలో సెప్టెంబరు 17న జరిగింది సైనికదాడి అని అన్నారు. నైజాం రజాకార్లను ఉరికించిన గెరిల్లా యోధులు నల్లగొండను ఎర్రగొండగా మార్చారని గుర్తు చేశారు. రాజకీయ మనుగడ కోసం మతోన్మాద శక్తులు విమోచన కథ అల్లుతున్నారని, ఇది ముమ్మాటికీ తెలంగాణపై హమ్లా అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు బతుకమ్మ కానుక

(5వ పేజీ తరువాయి)

మాత్రం ఒక్క చీర మాత్రమే ఇవ్వనున్నట్లు సమాచారం. నాణ్యత విషయంలో ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంది. చీరలను ఇప్పటికే జిల్లాలకు చేర వేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. నల్లగొండ జిల్లాకు 1.50లక్ష చీరలు చేరాయి. సూర్యాపేట, యాదాద్రి జిల్లాలకు సుమారు 2లక్షల చీరలు చేరవేసినట్లు సమాచారం. మిగతా చీరలన్నీ రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో చేరనున్నాయి. రెండు నుంచి మూడు విడతల్లో చీరలను చేర వేసేందుకు ఏర్పాట్లు చేసిన అధికారులు గోదాములలో నిల్వ చేసిన అనంతరం వాటిని మండల కేంద్రాల్లోని స్టాక్ పాయింట్‌లకు తరలిస్తారు. మండలాల్లో కూడా చీరలను నిల్వ చేసే పాయింట్లను అధికారులు ఇప్పటికే గుర్తించారు. అనంతరం గ్రామాలు పట్టణాల్లో ఎస్‌హెచ్‌జీ గ్రూపు సభ్యులకు పంపిణీచేస్తారు.

మార్గదర్శకాల విడుదలకు సన్నాహాలు

జిల్లాల వారీగా ఇప్పటికే నియోజకవర్గాల వారీగా ఎన్ని మహిళా సంఘాలు ఉన్నాయి? వాటిలో ఎంత మంది సభ్యులు ఉన్నారనే దానిపై అధికారులు లెక్కలు తీశారు. ఇక నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఏటా అన్ని ఒకే రంగుతో డ్రెస్ కోడ్‌లో భాగంగా మహిళా సంఘాల సభ్యులకు చీరలు అందించనుంది. అదేవిధంగా మెప్మా సభ్యులకు కూడా ఎస్‌హెచ్‌జీ గ్రూపు సభ్యులతో పాటు చీరలు ఇవ్వనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాల విడుదలకు సన్నాహాలు చేస్తోంది. అయితే బతుకమ్మ, దసరాకు ఈ ఏడాది నుంచే రెండు చీరలు ఇవ్వాలా? లేదా ఒక్క చీర ఇచ్చి ఇప్పుడిచ్చి, వచ్చే ఏడాది నుంచి రెండు చీరలు పంపిణీ చేయాలా? అని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ఆరున్నర మీటర్లతో పాటు తొమ్మిది మీటర్ల చీరలను కూడా ప్రభుత్వం డిజైన్ చేయించింది. ఒక్కో చీర సుమారు రూ.800 విలువ చేస్తుందని వినికిడి.

కమ్యూనిస్టుల పోరాటంతోనే తెలంగాణకు స్వాతంత్ర్యం



దేవరకొండ: సీపీఐ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న సీపీఐ నేతలు

దేవరకొండ, డిండి, మిర్యాలగూడ టౌన్, చింతపల్లి, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): కమ్యూనిస్టుల పోరాటంతోనే తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చిందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి అన్నారు. దేవరకొండలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా బుధవారం జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడారు. తెలంగాణ విలీనమేకాని విమోచనం కాదన్నారు. భూమి కోసం, భుక్తికోసం, తెలంగాణ విముక్తి కోసం రైతాంగ సాయుధ పోరాటంలో ఎంతో మంది అమరులయ్యారని అన్నారు. అమరుల త్యాగాలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి దేప సుదర్శన్‌రెడ్డి, నూనె రామస్వామి, ఆంజనేయులు, అనిత, పల్లా రంగారెడ్డి, కిన్నెర యాదయ్య, నీల వెంకటయ్య, మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

● డిండిలో సీపీఐ నాయకులు బొడ్డుపల్లి వెంకటరమణ, బుచ్చిరెడ్డి మాట్లాడుతూ నిజాంను తరిమికొట్టి ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను అందించిన ఘనత కమ్యూనిస్టులదేనని సీపీఐ నాయకులు బొడ్డుపల్లి వెంకటరమణ, బుచ్చిరెడ్డి అన్నారు. సీపీఐ కార్యాలయం ఎదుట జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మైనుద్దీన్, ఎస్ఆర్.కనకచారి, బొల్లే శైలేజ్, నూనె వెంకటేశ్వర్లు, సోమిడి శ్రీనయ్య, హుస్సేన్, కేశవులు, నవీన్, వినయ్ పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం

దేవరకొండలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. టీటీడీ కల్యాణ మండపంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్, వనం నరేందర్‌రెడ్డి, వస్కుల సుధాకర్, నక్క వెంకటేష్‌యాదవ్, బెజవాడ శేఖర్ పాల్గొన్నారు. దేవరకొండ మండలంలోని బొల్లిగుట్టలో బీజేపీ ఎస్సీమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకూరి నర్సింహ, రాష్ట్ర అధికార ప్రతినిధి వినోద్‌రాథోడ్ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రామునాయక్, నాయకులు తిరుపతయ్య, బిక్షపతి పాల్గొన్నారు.

● చింతపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, పార్టీ మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్, మైనార్టీ మోర్చా మండల ఉపాధ్యక్షుడు ఎండి.జహంగీర్, సీనియర్ నాయకులు కుక్కడపు రామకృష్ణ, నాళ్ల శివకుమార్, గొడుగు శ్రీనివాస్, సైదులు, సత్యనారాయణ, వెంకటయ్య, మల్లేష్, గుండ్లపల్లి లక్ష్మణ్, మేకల నరసింహ పాల్గొన్నారు.

● మిర్యాలగూడలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు మాట్లాడుతూ సెప్టెంబరు 17 తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగిన రోజని అన్నారు. కార్యక్రమాల్లో నాయకులు తుమ్మలపల్లి హన్మంతరెడ్డి, సజ్జల నాగిరెడ్డి, చికలుకూరు శ్యాం, శ్రీనివాసరెడ్డి, వేణు, అశోక్ పాల్గొన్నారు.



చింతపల్లి: జాతీయ జెండాను ఎగరవేస్తున్న బిజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు

ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలి

● జీపీవోలకు సబ్‌కలెక్టర్ నారాయణఅమిత్ సూచన



జీపీవోల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ నారాయణఅమిత్

మిర్యాలగూడ, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమం, రెవెన్యూ శాఖ లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని విధులు నిర్వర్తించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణఅమిత్ అన్నారు. సబ్‌కలెక్టర్ కార్యాలయంలో నూతనంగా నియమించబడిన జీపీవోలకు మూడురోజుల శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమర్థవంతంగా, బాధ్యతాయుతంగా పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చూడాలని విధుల నిర్వహణలో అంకితభావం, నిజాయతీ కనబరచాలని సూచించారు. కార్యక్రమంలో డీఏవో శ్రీనివాస్‌శర్మ, తహసీల్దార్ సురేష్, కృష్ణయ్య, రఘు పాల్గొన్నారు.

● ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌లకు ఎంపికైన విద్యార్థులకు అభినందన

నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌లకు ఎంపికైన ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులను సబ్‌కలెక్టర్ అభినందించారు. మిర్యాలగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సాయికుమార్, జగన్, శ్రీరామ్, నాగార్జున, పూర్ణచంద్ ప్రతిష్ఠాత్మకమైన ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికకావడం సంతోషకరమని అన్నారు. నాలుగేళ్ల పాటు సంవత్సరానికి రూ.12వేలు ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. భవిష్యత్తులో ఉన్నతవిద్యను అభ్యసించి మరిన్ని విజయాలను సాధించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ధర్మానాయక్, టీచర్లు కృష్ణకాంత్‌నాయక్, ఉపేందర్, ముంతాజ్ పాల్గొన్నారు.

స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమాల్లో పాల్గొనాలి

మిర్యాలగూడటౌన్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమాల్లో అందరూ పాల్గొనాలని మునిసిపల్ కమిషనర్ గణవేణి శ్రీనివాస్ అన్నారు. మునిసిపల్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గురువారం నుంచి గాంధీ జయంతి రోజైన అక్టోబరు 2వ తేదీ వరకు స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పరిశుభ్రత పాటిస్తూ, పచ్చదనం పెంచుతూ, ప్లాస్టిక్ నిషేధం అమలు చేస్తామన్నారు.

నేడు, రేపు నీటి సరఫరా నిలుపుదల

పైప్‌లైన్ మరమ్మతుల కారణంగా గురు, శుక్రవారాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. ఈదులగూడ ప్రాంతంలో లీకేజీల కారణంగా పైప్‌లైన్‌కు మరమ్మతులు నిర్వహిస్తున్నామన్నారు. సాగర్ వాటర్ సరఫరా యథాతథంగా ఉంటుందని, గురు, శుక్ర వారాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరా జరగదన్నారు. ఆయన వెంట డీఈ వెంకన్న, టీపీఎస్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి కృషి

చింతపల్లి, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి టీచర్లు కృషి చేయాలని ఐసీడీఎస్ సీడీపీవో సక్కుబాయి తెలిపారు. చింతపల్లి మండల కేంద్రంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో బుధవారం మూడు మండలాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లకు పోషణమాసంపై శిక్షణ ముగింపులో సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ఆటపాటలతో బోధన చెప్పి, బాలింతలు, గర్భిణులకు తగిన పౌష్టికాహారం అందించాలన్నారు. సమయపాలన పాటించి కేంద్రాలను బలోపేతం చేయాలని సూచించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న 85మంది టీచర్లకు ప్రశంసాపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సుగుణ, అంజమ్మ, టీచర్లు, బ్లాక్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే 'ప్రజాపాలన' ధ్యేయం

(5వ పేజీ తరువాయి)

ప్రభుత్వరంగ సంస్థల్లో ఉద్యోగాల కల్పన కోసం జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించామన్నారు. మహిళలందరికీ మహాలక్ష్మి పథకం కింద ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం కల్పించామన్నారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచామని, మహాలక్ష్మి పథకం కింద రూ.500కే గ్యాస్ సిలిండర్లను సరఫరా చేస్తున్నామన్నారు. పేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఉండేలా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించామని, లబ్ధిదారులు గృహ ప్రవేశాలు కూడా చేసుకుంటున్నారన్నారు. గృహజ్యోతి పథకం కింద నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో 2,33,281 మంది రైతులకు రూ. 2044.83కోట్ల రుణమాఫీ చేశామన్నారు. ప్రజా గాయకుడు గద్దర్ పేరుతో అవార్డులు, అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ' ను రాష్ట్ర గీతంగా ప్రకటించామన్నారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నామని, మహిళలకే పూర్తి అధికారం ఇస్తూ అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ఎస్ఎల్‌బీసీలో 1.2ఎకరాల్లో రూ.5కోట్లతో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేశామన్నారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు భూమిని కేటాయించామని, నల్లగొండలో పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎస్ఎల్‌బీసీ టన్నెల్ నిర్మాణ పనులు పూర్తిచేస్తామన్నారు. బ్రాహ్మణ వెల్లంల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పంప్ హౌస్, రిజర్వాయర్ పనులు పూర్తిచేసి ప్రారంభించుకున్నామన్నారు. ఏఎమ్మార్పీ కాల్వల లైనింగ్ ప్రభుత్వం రూ.442కోట్లు మంజూరు చేసిందన్నారు. ఐదెకరాల్లో రూ.20కోట్లతో నర్సింగ్ కళాశాల, పట్టణంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను నిర్మిస్తున్నామన్నారు. ఎంజీయూలో రూ.5కోట్లతో న్యాయవిద్య కళాశాల, రూ.6 కోట్లతో బీఫార్మసీ విద్యను అందుబాటులోకి వచ్చేలా కృషి చేశామన్నారు. రూ.596 కోట్ల వ్యయంతో నల్లగొండ బైపాస్ రోడ్‌ను నిర్మించేందుకు పనులు ప్రారంభించామన్నారు. పట్టణంలోని సెయింట్ అల్ఫోన్స్ పాఠశాల వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణ పనులను ఇటీవలే ప్రారంభించామన్నారు. రాష్ట్ర భవిష్యత్‌కు సూపర్ గేమ్ ఛేంజర్ అయిన ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయన్నారు.

హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని ఎనిమిది లేన్లుగా విస్తరిస్తామన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నేనావత్ బాలునాయక్, వేముల వీరేశం, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్ర పవార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ హఫీజ్‌ఖాన్, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో విశ్వకర్మ జయంతి

మిర్యాలగూడ టౌన్, చింతపల్లి, హాలియా, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వబ్రాహ్మణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ సృష్టికి మూలమైన విశ్వకర్మను మనసా, వాచా పూజిస్తే సుఖసంతోషాలు కలుగుతాయన్నారు.

మిర్యాలగూడ పట్టణంలోని 6వ వార్డు, శివారులోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాల్లో విశ్వకర్మ జయంతి సందర్భంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సంఘం నాయకులు చేర్యాల వెంకటాచారి, సిరసనగండ్ల ఈశ్వరాచారి, మండలోజు సైదాచారి, కాంతాచారి, జానకిరామాచారి, రవీంద్రాచారి పాల్గొన్నారు.

చింతపల్లి: మండలంలోని వీ.టి.నగర్ శివాలయంలో స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో స్వర్ణకార సంఘం మండల అధ్యక్షుడు వింజమూరి జగన్‌చారి, గౌరవ అధ్యక్షుడు బాణాల రంగాచారి పాల్గొన్నారు.

● హాలియా: హాలియాలోని మద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో విశ్వకర్మ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కాతోజు ఎల్లయ్యచారి, స్వర్ణకార సంఘం అధ్యక్షుడు కటకం మురళిచారి, నాయకులు సొనగంటి సాగరాచారి, మేలోజు శ్రీనివాసచారి, కంచోజు కృష్ణమాచారి, కటకం శంభయ్యచారి, వెంకటాచారి, అంజయ్యచారి, నరేష్‌చారి, పరిపూర్ణచారి పాల్గొన్నారు.

● నిడమనూరు మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. విశ్వనాధుల బ్రహ్మాచారి విశ్వకర్మ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ విశ్వనాధుల రాణిరమేష్, తుడిమిళ్ల రాములు, కాలె వసంతరావు, కన్నెగంటి లింగాచారి, అనుముల నర్సింహాచారి, కొండోజు కృష్ణమాచారి, శంకర్, నాగాచారి, ప్రభాకర్, లక్ష్మణాచారి, ముజ్జ అనిల్, తిరుపతాచారి, లక్ష్మీనారాయణ, ఉన్నం సీతారామయ్య పాల్గొన్నారు.

దేశం గర్వించదగిన వ్యక్తి ప్రధాని మోదీ

(ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్)

ప్రధాని మోదీ దేశం గర్వించదగిన వ్యక్తి, మహాశక్తి అని బీజేపీ నాయకులు అన్నారు. బుధవారం జిల్లాలోని అన్ని మండలాల్లో మోదీ జన్మదినోత్సవాన్ని బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నరేంద్రమోదీ దేశ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. దశాబ్దకాలంలో దేశాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశారని, భారతదేశ కీర్తిని విశ్వమంతటికీ విస్తరింపజేశారని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు బ్రెడ్లు ప్యాకెట్, పండ్లు పంపిణీ చేశారు. పలుచోట్ల రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు.

దేవరకొండలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్నాటి సురేష్, పట్టణ అధ్యక్షుడు వస్కుల సుధాకర్, బెజవాడ శేఖర్, వెంకటేష్‌యాదవ్, వెంకటేష్, సహదేవ్ పాల్గొన్నారు.

మిర్యాలగూడలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు చెరుపల్లి చంద్రమౌళి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి వనం మదన్‌మోహన్, బొట్టు సోములు, గిరి, రాజు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని ఫెయిత్ బంజారా ఆశ్రమంలో ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు ధీరావత్ హన్యానాయక్, రమాభాయి, జనార్ధన్, డేవిడ్ పాల్గొన్నారు.

డిండిలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ దళితమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకూరి నర్సింహ, నియోజకవర్గ కన్వీనర్ ఏటి కృష్ణ నాయకులు రాధిక, సైదా, వావిళ్ల అంజి, జైపాల్, రమేష్, బిక్షపతి, సాయి, రేణు, శ్రీను, అమృత్, అంజి, సాయి, కృష్ణ పాల్గొన్నారు.

వేములపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పెదమాం భరత్, నాయకులు చిల్లంచర్ల అబి, చలమల సీతారాంరెడ్డి, పెదమాం వెంకన్న, జవ్వాజి సత్యనారాయణ, శోభన్‌బాబు, సోమయ్య, రాంరెడ్డి, మహేష్, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

చింతపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ నాయకులు చెనమోని రాములు, మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్, కుక్కడపు రామకృష్ణ, శివర్ల రమేష్‌యాదవ్, వెంకటయ్య పాల్గొన్నారు.

కొండమల్లేపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ నాయకులు నక్క వెంకటేశ్‌యాదవ్, జంగిటి మల్లేశ్‌యాదవ్, నెల్లికంటి గోపి, గంట శ్రీను, వశ్యానాయక్, చందు, యాదయ్య, సురేష్ పాల్గొన్నారు.

సినిమా గైడ్ : మిర్యాలగూడ: శ్రీనివాస : కిష్కింధపురి, వెంకటేశ్వర: లిటిల్ హార్ట్స్ రాఘవ: మదరాసి, విట్రోస్: కిష్కింధపురి, లిటిల్ హార్ట్స్, మిరాయ్, కొత్తలోక దేవరకొండ : మనోజ్ : వార్ 2 మైత్రి వెంకటేశ్వర : కూలీ